కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 3 జనవరి 2024 | 16 పేజీలు


## సింగరేణి సిఅండ్ఎండి శ్రీధర్ బదిలీ




డైరెక్టర్‌గా బలరాంకు బాధ్యతలు అప్పగింత

పదవీ కాలం ముగియడంతో సిఎస్ నిర్ణయం

2లో...

# ఆగమాగం.. గందరగోళం

- సామాన్య ప్రజల్లో సందిగ్ధత
- ఒక్కోచోట ఒక్కో విధంగా దరఖాస్తుల స్వీకరణ
- స్పష్టత ఇవ్వడంలో ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం
- బ్యాంక్ అకౌంట్ వివరాలు తీసుకోకపోవడంపై అనుమానాలు




**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న అభయహస్తం గ్యారెంటీ పథకాలకు దరఖాస్తుల ప్రక్రియ అంతటా షూరు అయ్యింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు చెప్పిన దానికి క్షేత్రస్థాయిలో జరుగుతున్న ప్రక్రియకు పొంతన లేకుండా కనిపించింది. ఒక్కోచోట ఒక్కో విధంగా అన్నట్లుగా పరిస్థితులు దాపురించాయి. సామాన్య ప్రజలలో సందిగ్ధత నెలకొన్నది. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో దరఖాస్తుల కోసం ప్రజలంతా ఆసక్తి చూపారు. జనాభా ఆధారంగా కౌంటర్లను ఏర్పాటు చేసినప్పటికీ వారిలో నెలకొన్న అనుమానాలు నివృతి చేయడంలో యంత్రాంగం విఫలమైంది. అభయహస్తం దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది.

2 లో..



## పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించండి

- బీఆర్ఎస్‌ను కూకటి వేళ్ళతో పెకిలిద్దాం - ఎన్నికల్లో కష్టపడ్డ వారికే టిక్కెట్లు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్

**కరీంనగర్, ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ప్రభావం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందని బీజేజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఎంపీ ఎన్నికల్లో బీజేపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.

2లో...

## జల శక్తి అభియాన్ కింద చేపట్టిన పనులను కేంద్ర బృందానికి చూపించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో జల శక్తి అభియాన్ కింద చేపట్టిన పనులను కేంద్ర బృంద సభ్యులకు క్షేత్ర స్థాయిలో చూపించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. మంగళవారం సమీకృత కార్యలయంలో జలశక్తి అభియాన్ పనులపై సమీక్ష సమావేశం కలెక్టర్ నిర్వహించారు.

## పేషంట్ల రిజిస్ట్రేషన్ కౌంటర్లు పెంచాలి



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పేషంట్ల రిజిస్ట్రేషన్ కౌంటర్లు పెంచి వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే పేషంట్‌లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు.

## ప్రజా పాలన దరఖాస్తులను డిజిటలైజ్ చేయాలి



2లో...

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాతవార్త :** ప్రభుత్వ అభయ హస్తం ఆరు గ్యారెంటీలు అమలు దిశగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమానికి వస్తున్న ధరఖాస్తులన్నింటిని డిజిటలైజేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం మానకొండూర్ మండలం కెళ్ళేడ్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన హస్తం ధరఖాస్తుల స్వీకరణ గ్రామసభ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించండి





మొదటి పేజి తురువాయి..

ఎన్నికల్లో కష్టపడి పనిచేయడంతో పాటు గ్రామ మండల స్థాయిలో వచ్చే ఫలితాల ఆధారంగా కార్యకర్తలు, నాయకులకు స్థానిక సంస్థల్లో బీజేపీ పార్టీ తరుపున టిక్కెట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ మండలాధ్యక్షులు, ఇంచార్జ్‌ల సమావేశానికి బండి సంజయ్‌తో పాటు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, కార్యదర్శి బొమ్మ జయశ్రీ, అధికార ప్రతినిధి సీ.హెచ్.విఠల్, కరీంనగర్, రాజన్న సిరిసిల్లా జిల్లాల అధ్యక్షుడు జీ.కృష్ణారెడ్డి, ప్రతాప రామకృష్ణ, ఇంచార్జ్‌లు మీసాల చంద్రయ్య, మోహన్‌రెడ్డి పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్‌రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీలు బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ .. పార్లమెంట్ ఎన్నికల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై బీజేపీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీకి ఇంత క్యాడర్ లేనప్పటికి దాదాపు 90వేల మెజార్టీ ఓట్లతో కరీంనగర్ బీజేపిని గెలిపించారని తెలిపారు. ఈ సారి క్యాడర్ పెరిగిందన్నారు. రెట్టింపు మెజార్టీతో పార్టీ అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎన్నికల్లో మండలాధ్యక్షుడు, ఇంచార్జీలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్నికల ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందన్నారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసే వాళ్ళకు మెరుగైన ఫలితాలు తెచ్చిన వాళ్ళకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిక్కెట్లు ఇస్తామని చెప్పారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్‌లు, కార్పొరేటర్లుగా పోటీ చేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఎంపీ సీటు గెలిపిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అత్యధికంగా సీట్లు గెలిచే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. పార్టీలో ఉంటూ ఒకరిద్దరూ నాయకులు పార్టీకి నష్టం చేస్తున్నారనే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి వాళ్లను ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. కొందరు నేతలు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వారి సంగతి అధిష్టానం చూసుకుంటుందన్నారు. కలిసి కట్టుగా బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గల్లీలో, ఢిల్లీలో అధికారంలేని బీఆర్ఎస్‌ను కూకటి వేళ్ళతో పెకిలించి వేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం డా.మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ .. కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతానికి పైగా ఓట్లు సాధించడమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు పనిచేయాలన్నారు. బండి సంజయ్ ఈ సారి గెలిస్తే కేంద్ర మంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గ్రామాల్లోను బీజేపీకి అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తెల్చుకోలేని పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్‌కు అభ్యర్థి ఉన్నా ఆ పార్టీకి ఓటెయ్యడం దండగ అనే భావనలో ప్రజలు ఉన్నారని ఆరోపించారు. పోరాటాలతో రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ సర్కార్‌ను గద్దె దించడంలో బండి సంజయ్ చేసిన కృషి అమోఘమని అన్నారు. ఇంటింటికి వెళ్లి బీజేపీకి ఓటెయాలని కోరండని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీ.హెచ్.విఠల్ మాట్లాడుతూ .. బండి సంజయ్‌ను ఈ సారి కూడా ఓడించేందుకు పెద్ద ఎత్తున కుట్రలు జరుగుతున్నాయన్నారు. గత ఎన్నికల్లో కేసిఆర్ వందల కోట్లు ఖర్చు పెట్టాడని ఆరోపించారు. ప్రజల కోసం, పార్టీ కోసం నిరంతరం పనిచేసే సంజయ్‌ను గెలిపించుకోవాల్సిన చారిత్రాత్మక అవసరం ఉందన్నారు.

## సింగరేణి సిఅండ్ఎండి శ్రీధర్ బదిలీ

మొదటి పేజి తురువాయి..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ (సిఅండ్ఎండి)గా ఎన్.శ్రీధర్ ఎట్టకేలకు బదిలీ అయ్యారు. కేవలం రెండు సంవత్సరాల కాలపరిమితితో సింగరేణి బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ పదవీ కాల పరిమితి ఎప్పటికప్పుడు పెంచుతూ వచ్చింది కెసిఆర్ ప్రభుత్వం. 2015 జనవరి నుంచి 2023 డిసెంబర్ 31వ తేదీ వరకు సుదీర్ఘకాలం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ సింగరేణి సంస్థలో సరికొత్త రికార్డు సృష్టించారు. కాగా ప్రస్తుతం రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మారిన దరిమిలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత శ్రీధర్‌కు స్థాన చలనం కలిగిందని కార్మిక వర్గం భావిస్తున్నారు. ప్రస్తుతం సింగరేణి చైర్మన్ బాధ్యతలు సింగరేణి సంస్థలో ఐఆర్ఎస్ క్యాడర్ గల అధికారి కేంద్ర ప్రభుత్వంచే డిప్యూటేషన్‌పై సింగరేణి సంస్థలో బాధ్యతలు నిర్వహిస్తున్న డైరెక్టర్ ఫైనాన్స్ బలరాం నాయక్‌కు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు రాష్ట్ర సిఎస్. కాగా శ్రీధర్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. శ్రీధర్ హయాంలో ఎన్ని అవార్డులు సాధించారో అదే స్థాయి కన్నా అధికంగా వివాదాలు కూడా ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై రాష్ట్ర సర్కారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తారని సింగరేణి కార్మిక వర్గంతోపాటు కార్మిక సంఘాల నాయకులు కూడా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## ఆగమాగం.. గందరగోళం

మొదటి పేజి తురువాయి..

ఇప్పటికే ఫించన్లు అందుకుంటున్న వారంతా మరోసారి అభయహస్తం దరఖాస్తు ఫారాలతో కౌంటర్ల వద్దకు వచ్చారు. పాత లబ్దిదారులు తిరిగి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని ఫారంలోనే స్పష్టంగా పేర్కొన్నప్పటికి వారికి అవగాహన కల్పించే వారు కరువయ్యారు. పాత రేషన్ కార్డుల్లో పేరున్న వారంతా కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయాలా? వద్దా? అని గందరగోళానికి గురయ్యారు. ంషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రులే స్వయంగా చెప్పినప్పటికి ప్రజల్లో ఆయోమయం నెలకొంది. కొత్తరేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేయడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయా? అందవా? అన్న అనుమానంలో ఉన్నారు.

**ఇష్టారాజ్యం...** జిల్లాలో ఉన్నతాధికారులు క్షేత్ర పర్యటనలకు బదులుగా కొన్ని ప్రాంతాలకు పరిమితం కావడం ద్వారా పలుశాఖలకు సంబంధించిన స్పెషల్ ఆఫీసర్‌లు మండలాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ప్రజలకు సహాయకారిగా అక్కడక్కడ అంగన్‌వాడీ సిబ్బందిని వాడుకున్నారు. 28న ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వచ్చేనెల 6వ తేది వరకు కొనసాగుతుంది. మధ్యలో 2రోజులు సెలవు ఉండగా మిగిలిన రోజుల్లో దరఖాస్తులు స్వీకరిస్తారని అధికారులు చెబుతున్నారు. అభయహస్తంలో వివిధ పథకాలకు దరఖాస్తు చేసే క్రమంలో రేషన్ కార్డు జత చేయాలని ప్రభుత్వం సూచించింది. కానీ రేషన్‌కార్డు లేని వారి పరిస్థితిపై స్పష్టత కొరవడింది. దీంతో నూతనంగా వివాహాలు చేసుకొని వేరే కాపురం పెట్టిన కుటుంబాలు, ఉమ్మడి కుటుంబాల నుంచి విడిపోయిన వారి పరిస్థితి గందరగోళంలో పడింది.

**బ్యాంక్ అకౌంట్ వివరాలు వద్దా?..** ఉమ్మడి జిల్లాలోని గ్రామాలు, మున్సిపాలిటీల్లో వేర్వేరుగా ఏర్పాటు చేశారు.స్థానిక సంస్థల అధనపు కలెక్టర్‌లు స్వయంగా ఈ విషయాన్ని పర్యవేక్షించినప్పటికి పలు లోటుపాట్లు కనిపించాయి. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మొదటి రోజు పలుచోట్ల మిశ్రమ స్పందన వచ్చింది. అభయహస్తం పథకాలకు దరఖాస్తులో ఎక్కడా బ్యాంక్ అకౌంట్ వివరాలను అడగలేదు. దీంతో లబ్దిదారులు, ఆశావహులంతా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బ్యాంక్ డీటైల్స్ లేకుండా ఈ దరఖాస్తులను ఏం చేస్తారంటూ పలుచోట్ల ప్రజలు ప్రశ్నల వర్షం కురిపించారు. ముందు జాగ్రత్తగా చాలా చోట్ల బ్యాంక్ పాస్‌బుక్ జీరాక్స్‌ను జత చేయగా తిరస్కరించారు. మహాలక్ష్మి పథకంలో రూ. 2500సాయం, రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15వేలు,ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, చేయూత పథకం ద్వారా ఫించన్లు వంటి వాటికి ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం ఏ విధంగా చేపడుతుందో అర్థం కాని దుస్థితి నెలకొన్నది. ఈ విషయంలో స్పష్టత లేకపోవడంతో ప్రభుత్వం యంత్రాంగం సైతం మిన్న కుండి పోవాల్సి వచ్చింది. అధికార యంత్రాంగం దేనిపైన స్పందించాలని ప్రజలు కోరుచున్నారు.



## జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షల వెల్లువ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** కోత్త సంవత్సరంను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి శుభాకాంక్షలు వెల్లు వెత్తాయి.మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ గౌతిమి, ఖీమ్యానాయక్, సిఈవో గౌతం రెడ్డి , అర్‌డివో అనంద్ కుమార్, మధుసుధన్ ,స్పెషల్ డిప్యూటి కలెక్టర్ గంగయ్య, డిఆర్‌డివో శ్రీనివాస్ విద్యాధికారి రమేష్ ,డిపిఆర్‌వో దశరథం, పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అధికారులు, సిబ్బంది కోత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పేషంట్ల రిజిస్ట్రేషన్ కౌంటర్లు పెంచాలి



మొదటి పేజి తురువాయి..

మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన ఫెద్దపల్లిలోని మాత శివు ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న ప్రసూతి ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, పోస్ట్ ఆపరేటీవ్ వార్డు, వివిధ బ్లాక్‌లను పరిశీలించారు. పేషంట్లకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రులు అందిస్తున్నాయని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషంట్‌ల, వారి సహాయకులతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది సానుకూలంగా స్పందించాలని, వారితో ఓపికగా వ్యవహరించాలని, మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శౌరయ్య, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులను డిజిటలైన్ చేయాలి

మొదటి పేజి తురువాయి..



మంగళవారం మానకొండూర్ మండలం కెళ్ళెడ్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన హస్తం ధరఖాస్తుల స్వీకరణ గ్రామసభ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. ప్రతి రోజు ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం ద్వారా వస్తున్న ధరఖాస్తులన్నింటిని రోజువారీగా డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. పథకాలతో పాటుగా వచ్చే ఇతర ధరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. రేషన్‌కార్డ్ కొరకు సమర్పించిన ధరఖాసనఉత రశీదులను కూడా స్వీకరించాలని, అదేవిధంగా ధరఖాస్తుదారు కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నట్లయితే, వారు సమర్పించే ధరఖాస్తుపై కిరాయి ఇంటి వారు అని నమోదు చేయాల్సిందిగా సూచించారు. అనంతరం ప్రజా పాలన కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వారీగా వచ్చిన ధరఖాస్తులు, ఎక్కువగా వచ్చిన ధరఖాస్తుల వివరాలు, కేంద్రంలో ఏర్పాటు చేసిన ఏర్పాట్లను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ తహసిల్దార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జల శక్తి అభియాన్ కింద చేపట్టిన పనులను కేంద్ర బృందానికి చూపించాలి

మొదటి పేజి తురువాయి..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర అధికారుల బృంద క్షేత్ర స్థాయిలో పనులను పకడ్బందిగా ప్లాన్ చేయాలన్నారు.బెస్ట్ వర్కులను సందర్శన చేసేలా చూస్తు పనుల వల్ల కల్గిన ప్రయెజనాలను సభ్యులకు తెలియజేయాలన్నారు. సంబందిత అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో కేంద్ర అధికారుల బృంద పర్యటనను సక్సెస్ చేయాలని అన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ గౌతమి, ఎన్ ఖీమ్యానాయక్,జిల్లా పరిషత్ సీఈవో గౌతమ్ రెడ్డి డిఆర్‌వో నక్క శ్రీనివాస్, పారెస్ట్ మిషన్ భగీరథ, మున్సిపల్ భూగర్బజల, మేజర్ మైనర్ నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.



# వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు

- ఏ ఒక్కరికి పథకాల కోసం డబ్బులు ఇవ్వవద్దు- ఏవరైనా అడిగితే నాకు చెప్పండి లేదంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి
- నేను ప్రజలకు అందుబాటులో ఉంటాను - చొప్పదండి ప్రజలను మర్చిపోలేను- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను వంద రోజులలోఅమలు చేస్తుందని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు ప్రజా పరిపాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా మంగళవారం ఆయన పట్టణంలోని 7,11 వార్డులలో ప్రత్యేక అధికారి నరేందర్ మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే రెండు పథకాలను అమలు చేశామని అన్నారు. నిరుపేదలను ఆదుకోవాలనే సంకల్పంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను ప్రజల ముందుకు తీసుకువచ్చారని అన్నారు. మరికొద్ది రోజుల్లోనే మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ అందుబాటులోకి రానున్నదని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని



చొప్పదండి నియోజక వర్గంలో ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వలేదని అన్నారు. ఏమైనా సంక్షేమ పథకాలు వస్తే వారు పార్టీ కార్యకర్తలకే ఇచ్చుకున్నారు తప్ప అర్హత కలిగిన లబ్దిదారులకు మాత్రం లబ్ది చేకూరలేదని అన్నారు. ఈ ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఎవరైనా నాయకులు గాని, అధికారులు గాని డబ్బులు అడిగితే వెంటనే తనకు చెప్పాలని లేదంటే వారిపైన పోలీస్‌స్టేషన్ లో పిర్యాదు చేయాలని ప్రజా పాలనకు వచ్చిన దరఖాస్తుదారులకు సూచించారు. గత ప్రభుత్వ హయంలో డబ్బు లేనిదే ఏ పని జరగలేదని అన్నారు. ప్రజలు ఏ ఒక్కరూ కూడా ఏక్కడ ఒక్క రూపాయి కూడా చెల్లించవద్దని తెలిపారు. తాను 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి స్వార్థ ప్రయోజనాలను ఆశించకుండా ప్రజాసేవా చేస్తానని అన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రజలను తను ఎప్పుడు మర్చిపోనని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాదూరి శ్రీనివాస్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందుగౌడ్, మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్‌కుమార్, ఎఇ రాజేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్, కొండగట్టు డైరెక్టర్ పుల్కం నర్సయ్య, మాజీ సర్పంచ్ మునిగాల సుదీప్త సుదాకర్ గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, తాళ్లపల్లి ఛత్రపతి శ్రీనివాస్, మేడి శంబయ్య, గుర్రం రమేష్ గౌడ్, కదారి శంకర్, పెద్ది రాజేందర్, పురం చందు, కునమల్ల రాజశేఖర్, నూనె చందు, బొడిగె శ్రీనివాస్, సంబోజి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను డిజిటలైజ్ చేయాలి

## -జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి

మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన అభయహస్తం ఆరు గ్యారంటీల అమలు దిశగా పల్లెల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలనలో అస్తున్న దరఖాస్తులన్నింటిని డిజిటలైజేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి అన్నారు. మంగళవారం మానకొండూర్ మండలంలో ఖాదర్‌గూడెం, కెల్లెడు, లలితాపూర్, జగ్గయ్యపల్లి గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. కెల్లెడు గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



పమేలాసత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమం ద్వారా వస్తున్న దరఖాస్తులన్నింటిని రోజువారిగా డిజిటలైజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. పథకాలతో దరఖాస్తు రసీదులను కూడా స్వీకరించాలని, దరఖాస్తుదారు అద్దెఇంట్లో నివాసం ఉంటున్నట్లయితే వారు సమర్పించే దరఖాస్తుపై అద్దెఇంటి దారు అని నమోదు చేయాల్సిందిగా సూచించారు. అనంతరం ప్రజాపాలన కేంద్రంలో ఏర్పాటుచేసి కౌంటర్ల వారీగా వచ్చిన దరఖాస్తులు, ఎక్కువగా వచ్చిన దరఖాస్తుల వివరాలు, కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని నాలుగు గ్రామాలలో 1557లబ్దిదారులు దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ తహసీల్దార్ రాజు, ఎంపీడీఓ రాజేశ్వర్‌రావు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు గ్రామశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలు కోసమే గ్రామ సభలు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహించి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కొమొరెడ్డి కరంచంద్‌లు పాల్గొన్నారు. మంగళారం మండలంలోని అమ్మక్కపేట, కోమటికొండాపూర్, యామాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు, కొమొరెడ్డి కరంచంద్‌లు మాట్లాడుతూ అర్హులందరూ కూడా తమ దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని కోరారు. అధికారులు కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని గత ప్రభుత్వ పాలనలో వ్యవహరించిన విధంగా వ్యవహరించరాదని పేద ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా పనిచేయాలని తెలిపారు. ఇట్టి అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల సత్యనారాయణ, కొంతం రాజమ్, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : పట్టణంలోని 15వ వార్డులో జరిగినటువంటి ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మంగళవారం పాల్గొన్నారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించినటువంటి ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ సభలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికారులు పారదర్శకంగా వ్యవహరించి ప్రజలకు మేలు చేసే విధంగా వ్యవహరించాలని గత ప్రభుత్వంలో పనిచేసిన విధంగా చేస్తే కుదరదని రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం అటే ప్రజల ప్రభుత్వం అని పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని అధికారులు ఇందుకు పూర్తిగా సహకరించాలని కోరారు. అధికారులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమొరెడ్డి కరంచంద్, పూదరి నర్సాగౌడ్, అందె మారుతి, సత్యనారాయణ, కాంతమ్ రాజమ్, మున్సిపల్ కమీషనర్, పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో...

ప్రభుత్వ అధికారులు నిబద్దతతో పనిచేసినప్పుడే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేద ప్రజలకు అందుతాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. మంగళవారం మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో నిర్వహించినటువంటి ప్రజా పాలన కార్యక్రమంలో జువ్వాడి పాల్గొనారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మంజుల, కాతం రాజం, సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్ప గురుస్వాములకు సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో గురుస్వాములను మంత్రి అంజయ్య, గంగుల వివేక్, దొమ్మటి ప్రవీణ్‌లకు 28వ ఆలయ వార్షికోత్సవ మండపూజను పురస్కరించుకుని దోతులు, సెల్లలు మంగళవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మెన్ కోట బుచ్చిగంగాధర్, కోశాధికారి చింతల నారాయణ, చిలమంతుల శివ, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముడి పవిత్ర పూజిత అక్షింతల పంపిణీ

మల్లాపూర్ - ప్రభాతవార్త : అయోధ్యలో భవ్య శ్రీరామమందిర నిర్మాణం జరుగుతుందని ఈనెల 22న జరిగే బాల రాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం యావత్ హిందూ సమాజానికి గొప్ప పర్వదినమని భజరంగ్‌దళ్ సభ్యులు నవీన్ తెలిపారు. అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షింతలను భజరంగ్‌దళ్ మంగళవారం ఇంటింటికి అందజేశారు.

# నేరాలు-దారుణాలు

## పాఠశాలకు మూడు కంప్యూటర్లు బహుకరణ

తిమ్మాపూర్,ప్రభాత వార్త: మండల పరిధిలోని నేదునూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామభారతీ స్వచ్ఛంద సంస్థ తెలంగాణ అధ్యక్షులు కోమటిరెడ్డి రాజా రెడ్డి మంగళవారం లక్ష రూ.విలువ గల మూడు కంప్యూటర్‌లను ప్రధానోపాధ్యాయులు చీటీ లక్ష్మణ్‌రావు కు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్ విద్య యొక్క ప్రాదాన్యతను వివరించారు. సర్పంచ్ వడ్లూరి శంకర్, యంపీటీసీ కనకం కొమురయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంఖ్యను పెంచుటకు తమవంతు సహాయసహకారాలుందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యంసీచైర్మన్ మల్లెత్తుల మల్లయ్య, మెటీవేటర్ గాలిపెల్లినాగేశ్వర్, ఉపాధ్యయినిఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులను సన్మానించిన ఎమ్మెల్యే మేడిపల్లి

చొప్పదండి ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీత్రివేణి టాలెంట్ పాఠశాలలో పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు ఎసియన్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ ఈ యేదాది మేనేలలో హంకాంగ్‌లో నిర్వహిస్తుండగా నేషనల్ గోల్డ్‌మెడలిస్టులు పులి ఆంజనేయులుగౌడ్, మహిళా నేషనల్ గోల్డ్ మెడలిస్టు తుడి సిరిచందన వెళ్తుండగా వారితోపాటు కోచ్ బీమనాథుని మల్లేశంను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. తెలంగాణ కీర్తి కిరిటాన్ని నలుదిశల చాటాలని వారు సూచించారు. కాంగ్రెస్‌ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కొండగట్టు డైరెక్టర్ పుల్కం నర్సయ్య, మాజీ సర్పంచ్ మునిగాల సుదీప్త సుధాకర్ గౌడ్, వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు, నాయకులు గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దసాని రంగన్న, మేడి శంబయ్య, గుర్రం రమేష్, సంబోజి సునీల్, కదారి శంకర్, పెద్ది రాజేందర్, పురం చందు, నూనె చందు, బొడిగే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ఉద్యమకారుల దరఖాస్తులు



చొప్పదండి ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా ప్రజల నుండి ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణలో భాగంగా చొప్పదండిలో తెలంగాణ ఉద్యమ కాలంలోనిరంతరం పోరాటం చేస్తూ పలుమార్లు అరెస్టు అయిన వారు ఉద్యమకారుల జాబితాలో దరఖాస్తులను సమర్పించుకున్నారు. కేసులు నమోదు అయిన వారికి ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయింపు కోసం పట్టణంలోని నాయకులు ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, నలుమాచు రామకృష్ణ, సిపెల్లి గంగయ్యలు మున్సిపల్ కమీషనర్ పి. శాంతికుమార్‌కు దరఖాస్తు చేసుకున్నారు.

## పెట్రోల్ బంకుల్లో జనం ఫుల్- స్టాక్ నిల్

మానకొండూర్, ప్రభాతవార్త : దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కేంద్ర ప్రభుత్వం లారీ డ్రైవర్లపై కఠినంగా శిక్షను విధిస్తూ ఇటీవల అమలు చేసిన నిర్ణయంపై దేశవ్యాప్తంగా లారీ డ్రైవర్లు సమ్మెబాట పట్టడంతో మండలంలోని పెట్రోల్ బంకుల్లో మంగళవారం రాత్రి బారులు తీరారు. లారీ డ్రైవర్లు సమ్మె బాట పట్టడంలో వాహనదారులు పెట్రోల్, డీజిల్ కోసం బంకుల ఎదుట గంటల తరబడి క్యూలో నిలబడ్డారు. మరికొన్ని బంకుల్లో డీజిల్, పెట్రోల్ స్టాకు లేకపోవడంతో వాహనదారులు వెనుతిరిగి వెళ్లిపోయారు. వ్యవసాయ పంటకు పొలం దున్నేందుకు డీజిల్ కోసం రైతులు డీజిల్ క్యాన్లతో క్యూలో నిలబడ్డారు. బంకుల్లో ఉన్న స్టాక్‌ను అమ్మివేయడం జరిగిందని, డ్రైవర్లు సమ్మె విరమిస్తేనే డీజిల్, పెట్రోల్ రావడం జరుగుతుందని అనంతవరకు వేచి చూడాల్సిందేనని బంకు జయమానులు అంటున్నారు.

# ఆరు గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఎమ్మెల్యే విజయ రమణ రావు**

*ఓదెల, ప్రభాత వార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పేర్కొన్నారు. ఓదెల మండలంలోని రూపునారాయణ పేట గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో అభయహస్తం ఆరు గ్యారంటీల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయ రమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ తల్లి సోనియా గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఆలస్యం చేయకుండా ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నామని, అలాగే 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం హామీని అమలు చేస్తామని, కొత్త రేషన్ కార్డులను ఖచ్చితంగా ఇస్తామని, అలాగే అభయహస్తం దరఖాస్తులు అందరూ చేసుకునేలా చూడాలని అధికారులకు తెలిపారు. కాగా పోత్కపల్లి నుండి రూప్ నారాయణ పేట వరకు డబుల్ రోడ్డు మంజూరు చేస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. మానేరు లో ఇసుక రీచ్ లు డిసెంబర్ 31 వరకు టెండర్ అయిపోయిందని, మానేరు బయట ఉన్న ఇసుక తప్ప మానేరులో ఇసుక తీసి తరలిస్తే అధికారులకు సమాచారం ఇస్తే లారీలను సీజ్ చేస్తారని, అక్రమ ఇసుక రవాణాను అధికారులు అరికట్టాలని అధికారులకు సూచించారు. ఇసుక టెండర్లను ఎక్స్ ఛేంజ్ చేసుకోవడానికి కాంట్రాక్టర్లు ప్రయత్నం చేస్తున్న దానికి నేను వ్యతిరేకమని అన్నారు. గ్రామాలలో ఇండ్ల నిర్మాణానికి ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తే ఎవరు ట్రాక్టర్లను అడ్డుకోవద్దని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటిసారిగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణరావుని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలం స్పెషల్ అధికారి శ్రీనివాస్, ఎంపిడివో జి. సత్తయ్య, అగ్రికల్చర్ అధికారులు, గ్రామ సర్పంచ్ అంకం రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి అంబాల కొమురయ్య, ఎంపిటిసి రాగిడి రవీందర్ రెడ్డి, కట్కూరి సమ్మిరెడ్డి, నీర్ల శ్రీనివాస్, బొంగోని శ్రీనివాస్ గౌడ్, రెడ్డి రజనీకాంత్, పడల రాజు, బోడకుంట శంకర్, సాగర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సంతోష్, రమేష్, అసంశెట్టి కృష్ణ, మార్కా క్రాంతి, రాచర్ల రాకేష్ తదితర కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల దరఖాస్తు ఫారంల స్వీకరించే విధానాన్ని పరిశీలించిన కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



అరు గ్యారెంటీల పథకానికి దరఖాస్తు ఫామ్‌లను ప్రతి ఇంటికి ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తుందని. ప్రతి ఇంటికి ఒకటే దరశాస్తు సమర్పించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా అన్నారు. మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ముదిరాజ్ పంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల దరఖాస్తు ఫారంల స్వీకరించే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన రోజున డిసెంబర్ 9న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రాజీవ్ అరోగ్యశ్రీ కి వైద్య ఖర్చులకు 10 లక్షల వరకు పెంచారన్నారు. గత నెల 28 నుండి ప్రారంభమైన ఈనేల 6వరకు దరఖాస్తుల స్వీకరణ గ్రామాలలో జరుగుతుందన్నారు. దరఖాస్తు ఫామ్‌లను ఉచితంగా ప్రభుత్వమే గ్రామ పంచాయతీలకు సరఫరా చేస్తుందన్నారు. ప్రజాపాలన దరఖాస్తు ఫారానికి దరఖాస్తు దారులు రేషన్ కార్డు, ఆధార్ కార్డ్ జిరాక్స్‌లు మాత్రమే జత చేయాలని సూచించారు. దరఖాస్తు దారుడు అందజేసిన దరఖాస్తునకు రశీదు అందజేయాలని అన్నారు. ఈ దరఖాస్తులన్నింటిని ఆన్‌లైన్‌లో పొందుపరిచి అర్హులైన లబ్ధిదారులకు వంద రోజుల్లో లబ్ధి చేకూరనున్నట్లు తెలిపారు. చిట్ట చివరి అర్హులైన లబ్దిదారులకు పథకాలను అందించడానికి ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో అర్డిఓ రాజేశ్వర్, డిపిఓ దేవరాజ్, మైనింగ్ సహాయ సంచాలకులు విజయ్ కుమార్ రాథోడ్, అర్ అండ్ బి ఈఈ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ నీరజ, సర్పంచ్ పిడుగు రాధసందయ్య, కార్యదర్శి నవీన్, తదితరలు పాల్గొన్నారు.

## యూసుఫ్‌నగర్, అయిలాపూర్ గ్రామసభల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*

మండలంలోని యూసుఫ్‌నగర్, అయిలాపూర్, గ్రామలల్లో ప్రజా పాలన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫ్టోలో భాగంగా 6 గ్యారెంటీల అమలు కోసం ఈ గ్రామ సభలు నిర్వహిస్తుందన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులను చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, కొంతం రాజాం, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ నూతనాధ్యక్షుడు వెంకటేష్‌కు సన్మానం

*కోరుట్ల, ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ పట్టణాధ్యక్షునిగా ఇటీవల నూతనంగా నియమితులైన బింగి వెంకటేష్‌ను పద్మశాలీ కులోన్నతి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలీ సంఘ అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పద్మశాలీలు ఐక్యంగా ఉండి సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటుక ప్రకాశ్, చాప కిశోర్, ఆడెపు మధు, ఎంబేరి నాగభూషణం, జక్కుల జగదీశ్వర్, గడ్డం మధు, సుధాకర్, ధనుంజయ్, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, ప్రసాద్, రమేష్, రాజగంగాధర్, నవీన్, రమేష్, అజయ్, ఆదినారాయణ, నరేష్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో ప్రజాపాలన

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని 13వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్‌లు పరిశీలించి, లబ్దిదారులకు పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరుకు ప్రభుత ్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. మిగిలిన గ్యారెంటీలను ప్రజాపాలన కార్యక్రమం ద్వారా స్వీకరిస్తూ త్వరలోనే అమలు పరుస్తామన్నారు. అర్హులైన వారు ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడే పార్టీయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఆర్పీలు, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ఈ నెల 6న హుండీ లెక్కింపు

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని శ్రీసాయిరామ ఆలయంలో ఈ నెల 6న హుండీ లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ వి.అనూష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం ఉదయం 11గంటలకు ఆలయ మహామండపంలో హుండీలను దేవాదాయ శాఖ అధికారులు, భక్తులు, పుర ప్రముఖుల సమక్షంలో విప్పి లెక్కించనున్నామని తెలిపారు.




## నేడు లొంకకేసారంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

*రామగిరి-ప్రభాతవార్త*



నేడు బుధవారం రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు మండలంలోని లొంకకేసారం గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ అభయహస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ ఎండి మంజూర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం, రైతు భరోస, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాల కోసం లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించబడుతాయని అన్నారు. కాబట్టి లొంకకేసారం గ్రామ ప్రజలు తమయొక్క ఆదార్, రేషన్ కార్డు, గ్యాస్‌కనేక్షన్ జిరాక్స్ మరియు ఒక పాస్ ఫోటో ను గ్రామపంచాయతీ వద్దకు తీసుకవచ్చి దరఖాస్తు చేసుకోగలరని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పేదప్రజల చిరునవ్వు కోసమే ఆరు గ్యారెంటీలు

**-ఎంపీటీసి చిందం మహేష్**

*రామగిరి-ప్రభాతవార్త*

పేదప్రజల చిరునవ్వు కోసమే ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారెంటీల పథకం అని పన్నూరు ఎంపీటీసి చిందం మహేష్ అన్నారు. రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని ఎంపీటీసి మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనకు భారీ స్పందన లభిస్తుందని, దరఖాస్తుల స్వీకరణకు ఆరు కౌంటర్లు ఏర్పాటు చేయగా దాదాపు 625 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పూర్ణచందర్, ఎంపీడీఓ ఇనుముల రమేష్, కాంగ్రేస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, సర్పంచ్ పద్మ, ఎంపీటీసి2 గణపతి, ఐసీడీఎస్ రజిత, ఏపిఎం గొట్టె స్వరూపరాణి, సెక్రెటరీలు ఆకాష్, అమల, రమ్య, గొర్రె సంతోష్, వార్డు సభ్యులు, వీవోఏ, అంగన్‌వాడి, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాడికల్ లో శ్రీరాముని అక్షింతలతో ఊరేగింపు

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంలో శ్రీ అయోధ్య రామ మందిర్ తీర్థ ట్రస్టు నుండి వచ్చిన అక్షింతలను మంగళవారం గ్రామ సర్పంచ్ కీసర సుజాత సంపత్ ఆధ్వర్యంలో గ్రామ శివాలయం నుండి హనుమాన్ దేవాలయం వరకు అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకోని వెళ్ళారు. ఈ సందర్భంగా కీసర సుజాత మాట్లాడుతూ.... అయోధ్య ట్రస్ట్ నుండి వచ్చిన శ్రీరామ అక్షింతలను గ్రామంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసర సుజాత సంపత్, ఎంపిటిసి బుద్ధార్తి వరలక్ష్మి సంపత్, ఉప సర్పంచ్ కుమార్, వార్డు సభ్యులు కొరిమి ఉదయ్ కుమార్, రంజీత్, అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ సమాజ మార్గదర్శకులు : ఆర్డీఓ రాజేశ్వర్

*కోరుట్ల, ప్రభాతవార్త*

సీనియర్ సిటిజన్స్ సమాజ మార్గదర్శకులని, వారి సలహాలు నేటి యువతకు అవసరమని కోరుట్ల ఆర్డీఓ సోమ రాజేశ్వర్ అన్నారు. మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ప్రతినిధులు, ఆయా సంఘాల రాష్ట్ర కార్యదరి ్శ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీఓ రాజేశ్వర్ 2024క్యాలేండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులను విస్మరిస్తే వారు శిక్షారు ్హలేనన్నారు. నాయకులు పబ్బా శివానందం, రాజ్‌మోహన్, లక్ష్మీనారాయణ, ఎండి. సైఫొద్దీన్, విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేందర్‌రెడ్డి,



ఆధ్వర్యంలో టిఎన్జీవోలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ఉద్యోగులందరూ కూడా సుఖ సంతోషాలతో ఉండాలని వారి యొక్క సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలుపుతూ,ఉద్యోగులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు సాహెద్ బాబు,రాజేందర్,రాజేశం,మధుకర్,శ్రీనివాస్,సాదుల్లా,మమత,శైలజ పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్య రామయ్య అక్షింతలు వితరణ

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త :

అయోధ్య రాములవారి అక్షింతలు గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చేరుకున్నాయి.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అందరూ



ఊరేగింపు నిర్వహించి స్థానిక వెంకటేశ్వర్లు స్వామి,హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అక్షింతల వితరణ జరిగింది.అయోధ్యలో రామ మందిరం నిర్మాణంతో కోట్లాది భారతీయుల కల నెరవేరిందని బిజెపి నాయకులు ఏలేటి లింగారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లాల రఘుపతిరెడ్డి, లింగారెడ్డి, కోటేశ్వర్‌రావు, తిరుపతిగౌడ్,గాజెంగి శ్రీనివాస్,వెంకటేష్,సామ అనంతరెడ్డి,సహా తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ధర్మపురి,(ప్రభాతవార్త :

ధర్మపురి మున్సిపల్ పరిధిలో గల 11వ వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ,తన భర్త జక్కు రవీందర్ సహకారంతో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు.అనంతరం లక్ష్మణ్‌కుమార్ ఇట్టి కార్యక్రమానికి హాజరైన వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్,ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,కౌన్సిలర్ సంతోషి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు చిలుముల లక్ష్మణ్,ఆశెట్టి శ్రీనివాస్,స్తంభంకాడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం

ధర్మపురి,(ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గతేడాది క్రితం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నిర్వహణ పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండగా కొన్ని పరికరాలు ఊడిపోయాయి.దాంతో ప్రమాదం జరగకుండా జిమ్‌కు వచ్చే సాధకులు వాటిని అక్కడే పక్కకు పెట్టారు.లక్షలాది రూపాయలు ప్రభుత్వ వ్యయంతో ఓపెన్ జిమ్ ఏర్పాటుచేయగా,నాణ్యత లోపంతో కూడిన పరికరాలను ఏర్పాటు చేశారని గతంలోనే స్థానికులు ఆరోపించారు.కాగా వాటి నిర్వహణ పట్ల సైతం నిర్లక్ష్యం వహించడంతో కొన్ని పరికరాలు చెడిపోయాయి.చెడిపోయిన పరికరాలను మరమ్మతులు చేసి మళ్లీ బిగించకపోవడంతో అక్కడే వదిలేశారు.మైదానంలో పడేసి ఉన్న పరికరాన్ని ఎవరైనా ఎత్తుకెళ్తే అవకాశం ఉన్నప్పటికీ,సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి చెడిపోయిన పరికరాలను మరమ్మతులు చేయించాలని ప్రతిరోజు జిమ్ చేయడానికి వచ్చే స్థానికులు కోరుతున్నారు.

## ఆరు గ్యారెంటీలకు అర్హులైన వారందరూ ధరఖాస్తు చేసుకోవాలి

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి,(ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని ఆరు గ్యారంటీ పథకాల లబ్ధి కోసం అర్హులైన వారందరూ ధరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు.ధర్మపురి మండలంలోని తిమ్మాపూర్,కమలాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మంగళవారం ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ గత బీఆరెస్ ప్రభుత్వ పాలనతో ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా మారిందని,రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంక్షేమ పథకాల అమలు కోసం కృషిచేయడం జరుగుతుందని అన్నారు.ప్రజలు సంక్షేమ పథకాల లబ్ధి కోసం ధరఖాస్తు చేసుకునే విషయంలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.అనంతరం కమలాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి,పాఠశాలలోని సమస్యల్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని సమస్యలను పరిష్కరిస్తానని,ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు.అంతకుముందు మండలంలోని దమ్మన్నపేట్ గ్రామంలోని వీరభద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ,ఆయా గ్రామాల సర్పంచులు,వైసిపి మహిపాల్‌రెడ్డి,కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షులు చిరుముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామ సభకు భారీ స్పందన

కొడిమ్యాల,(ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలు ఎంపిక కోసం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలకు లబ్దిదారుల నుండి భారీ స్పందన లభించింది.మంగళవారం కొడిమ్యాల మండలం చెప్యాల రామకృష్ణాపూర్ నల్లగొండ గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎం సందేశాన్ని చదివి వినిపించారు.అనంతరం లబ్దిదారుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు,గ్రామ ప్రత్యేక అధికారి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మణిదీప్,మండల సీనియర్ అసిస్టెంట్ సురేష్,గ్రామ సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి,ఎంపిటిసి మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజకిషన్,ఉపసర్పంచ్ ఎల్లయ్య,వార్డు మెంబర్లు మండల గోపాల్‌రెడ్డి,గంగాధర సురేష్,గోగురి తిరుపతిరెడ్డి,పీసరి శిరీష-నాగరాజు, జిడిగి కావ్యశ్రీ,మానుపాటి కనకవ్వ-రాజయ్య, నాయకులు బుచ్చి రాములు,ప్రవీణ్,సునీల్‌రెడ్డి,శేఖర్,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇంటికి చేరుకున్న రాముల వారి అక్షింతలు

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో ఇంటింటా రాముల వారి అక్షింతలు మంగళవారం ఉదయం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వారి నివాసానికి చేరాయి .ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దంపతులు తాటిపర్తి అహల్య,జీవన్‌రెడ్డి,రాముల వారి అక్షింతలు స్వీకరించారు.

# జగిత్యాల వార్త

## ముంపు నిర్వాసితుల సమస్యలు ఇకనైనా తీరేనా...?

### పరిహారం కోసం ఎదురుచూస్తున్న నిర్వాసితులు

వెల్గటూర్,(ప్రభాతవార్త :



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో పదేళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గోదావరి నదిపై శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టారు.2005లో ప్రారంభమైన ప్రాజెక్టు పనులు దాదాపు 80 శాతం వరకు పరిహారం కింద మౌలిక వసతులు ఏర్పాటు చేశారు.అప్పటి ప్రభుత్వం పూర్తి చేసింది 20 శాతం పరిహారం పనులు నేటి వరకు పెండింగ్‌లోనే ఉన్నాయి.2014 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో తెలంగాణ ప్రభుత్వం ఎల్లంపల్లి నిర్వాసిత గ్రామాలైన కోటిలింగాల,మొక్కట్రావుపేట,రాంనూర్,తాళ్లకొత్తపేట,ఉండేడ,చెగ్యాం,గ్రామాలలో సమస్యలు పరిష్కరించలేకపోయింది.దీనితో నిర్వాసితులు గ్రామాల ప్రజలు గడిచిన 10 సంవత్సరాలుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు.పరిహారం చేతికి అందక ముందే ప్రాణాలు వదిలిన సంఘటనలు ఉన్నాయి ముంపు గ్రామాల్లో ఇప్పటికీ వర్షాకాల సమయంలో గోదావరి వరదలు వస్తున్నప్పుడు ఆయా గ్రామాల ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించి వరదలు వస్తున్నప్పుడు ఆయా గ్రామాల ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించి వరదలు తగ్గిన అనంతరం అధికారులు ప్రజాప్రతినిధులు చేతులు దులుపుకుంటున్నారు.ముంపు గ్రామాల్లో 18 ఏండ్లు నిండిన యువతి యువకులకు పరిహారం అందకపోవడం గెజిట్లో మిస్ అయిన కొన్ని కుటుంబాలకు పరిహారం అందలేదు.వరంపోగు అసైన్ ల్యాండ్ భూములకు పరిహారం నేటి వరకు అందలేదు.దాదాపు ముంపు గ్రామాలకు సుమారు 6 కోట్లు రూపాయాలు గ్రామాల్లో 110 ఇండ్లకు పైగా నష్టపరిహారం పెండింగ్‌లో ఉన్నది.శ్రీపాద ఎల్లంపల్లి నిర్వాసితుల పెండింగ్ పరిహారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని నిర్వాసితులు విశ్వసిస్తున్నారు.ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడి నుండైనా పెండింగ్‌లో పనులు వదిలి వెళ్లిందో పదేళ్ల తర్వాత మళ్లీ కాంగ్రెస్ వద్దకి చేరింది.కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి దానిని పూర్తి బాధ్యతగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.పెండింగ్ పరిహార సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పరిష్కరించబడతాయని ఎల్లంపల్లి నిర్వాసితులు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తారని నిర్వాసితులు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు.

## పెట్రోల్ బంకులో బారులు తీరిన వాహనదారులు

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలంలో చెప్యాల ఇండియన్ పెట్రోల్ బంక్‌లో మంగళవారం సాయంకాలంలో వాహనదారులు డీజిల్,పెట్రోల్‌కు పోటీపడ్డారు. ఆయిల్ ట్యాంకర్ యజమానులు ధర్నా తెలియజేయడంతో, పెట్రోల్ బంక్ నిర్వాహకులు మాత్రం ఈ పుకార్లు నమ్మొద్దని వాహనదారులకు తెలియజేసిన కానీ వాహనదారులు పోటుపడుతూ బార్లు తీరారు.



# ప్రతి పేదింటికి ప్రభుత్వ ఫలాలు అందిస్తాం ఎమ్మెల్యే



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
కాల్వశ్రీరాంపూర్ మండలం కాల్వశ్రీరాంపూర్, వెన్నంపల్లి,పెగడపల్లి గ్రామాలలో ప్రజాపాలనలో పాల్గొని అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించామని,అదే విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల పెంచామని ఎమ్మెల్యే తెలిపారు.అభయ హస్తం గ్యారెంటీ పథకాల అమలులో ఎట్టి పరిస్థితిలో అవినీతికి ఆస్కారం ఉండదని, ప్రభుత్వ పథకాలను అర్హులకు దశల వారీగా పారదర్శకంగా అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం క్రింద మిగిలిన గ్యారెంటీ పథకాల అమలు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నా మని,ప్రజలంతా తమ దరఖాస్తులు నమోదు చేయాలని,జనవరి 6 వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించే అవకాశం ఉందని ఎమ్మెల్యే అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద అర్హులైన మహిళలందరికీ నెలకు 2500 రూపాయల సహాయం చేయడం జరుగుతుందని,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని,మహిళలు తమ గ్యాస్ సిలిండర్ కంపెనీ పేరు,గ్యాస్ నెంబర్ నమోదు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.రైతు భరోసా కార్యక్రమం క్రింద రైతులకు,వ్యవసాయ కూలీలకు అందించనున్న ఆర్థిక సహాయంకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని,చేయూత కార్యక్రమం క్రింద పెన్షన్‌దారులకు నాలుగు వేలు పెన్షన్ మంజూరు చేస్తామని,నూతన పింఛన్ దారులు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇండ్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, దశలవారీగా అర్హులకు లబ్ధిచేకూరు తుందని,ముందు వరసులో అత్యంత నిరుపేద లకు ఇండ్లు మంజూరు ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద అర్హులైన వారికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించే సమయంలో తప్పనిసరిగా ఇంటి మీటర్ నెంబర్ నమోదు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాలలో నూతన రేషన్‌కార్డు దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తు స్వీకరించే దిశగా పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జెడిపిటిసి తిరుపతిరెడ్డి,తహసీల్దార్ ఎంపీడీవో రామ్మోహనచారి ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్యగౌడ్, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభల నిర్వహణ తీరును పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
ప్రజాపాలన గ్రామ సభల నిర్వహణ తీరును అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ మంగళవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని పెగడపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.ప్రజల సౌలభ్యం కోసం ఎన్ని కౌంటర్ల ఏర్పాటు చేశారు. ఎన్ని దరఖాస్తులను అందుబాటులో ఉంచారు. దరఖాస్తులు నింపేందుకు వాలంటీర్లు,సిబ్బంది ప్రజలకు సహాయం అందిస్తున్నారు. తాగునీరు,కూర్చునేందుకు కుర్చీలు వంటి తగిన సదుపాయాలు వంటి అంశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు ఎన్ని,ఎక్కువగా ప్రజలు ఏ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారనే వివరాలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన వివిధ పథకాలతో పాటు ఇతర అంశాలపై ప్రజలు అందించే దరఖాస్తులను సైతం తప్పనిసరిగా స్వీకరించాలని,రెవెన్యూ సంబంధిత అంశాలు ఏ అంశాలపై నైనా ప్రజలు ప్రజాపాలన సభల్లో అధికారులకు అర్జీలు అందించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రసీదు అందించాలని,దరఖాసుదారులు ఏఏ పథకాలకు దరఖాస్తు చేశారనే వివరాలు రసీదు ఫారంలో టిక్కులు పెట్టాలని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గ్రామసభ మొదలైనప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని,గ్రామసభలో తమ దరఖాస్తులను అందజేయని వారు జనవరి 6 వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజ ేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జహీద్‌పాషా,స్పెషల్ ఆఫీసర్ ఆదిరెడ్డి,స్థానిక సర్పంచులు రెవిన్యూ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు,అంగన్వాడి,ఆశా కార్యక్రర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నుండి నేపాల్ వరకు క్రికెట్ పోటీల్లో రాణిస్తున్న ఎలిగేడు యువకుడు

– ప్రభుత్వం ప్రోత్సహిస్తే క్రికెట్ ఆడి దేశానికి పేరు తెస్తా

**ఎలిగేడు,ప్రభాతవార్త :**
చిన్నతనం నుండి క్రికెట్ అంటే మక్కువతో పాఠశాల స్థాయి క్రికెట్ ఆడుతూ అంతర్జాతీయ టీమ్లో హెచ్‌ఎడిఈవై స్థాయికి ఎదిగిన ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన కవ్వంపల్లి రవి సరోజనల పుత్రుడు కవ్వంపల్లి సాయి ప్రశాంత్ సాధన ఉంటే ఏదైనా సాధించవచ్చనే అనే దానికి నిదర్శనం సాయి ప్రశాంత్ క్రికెట్ ప్రస్థానం ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదని కష్టపడి ఆటల్లో రాణిస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయికి వెళ్ళవచ్చని నిరూపించారు. ఈ యువకుడు వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి టీమ్‌లో ఆడి ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్‌తో పాటు ప్రశంసా పత్రం అందుకున్నారు. గ్రామీణ స్థాయి నుండి క్రికెట్లు ప్రతిభ కనబరుస్తున్న సాయి ఆటను గుర్తించి గోవాలో జరిగిన జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడంతో అందులోనే రాణించి గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంస పత్రం




అందుకున్నారు. ఆర్ జిఎఫ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేపాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ జట్టులో ఆడి మోడల్ కప్ సాధించారు. ప్రభుత్వం గుర్తించి మంచి కోచ్ ద్వారా ప్రాక్టీస్ అందిస్తే ఇండియా టీంలో ఆడి దేశానికి పేరు తెస్తానని సాయి ప్రశాంత్ తెలిపారు.

## రాముల వారి అక్షతలు అందజేత



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
శ్రీ అయోధ్య రాములస్వామి పూజ అక్షతలు మంగళవారం ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో ఇంటింటికి శోభాయాత్రగా వచ్చి శ్రీ అయోధ్య రాములస్వామి అక్షంతలు అందజేశారు. శ్రీ అయోధ్య శ్రీరాములస్వామి అక్షంతలు తీసుకోవడం పూర్వజన్మ ప్రాప్తం అని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. మహిళలు మంగళహారతులతో ఎదుర్కొని భక్తి శ్రద్ధలతో అక్షంతలు స్వీకరించారు. జనవరి 22న అయోధ్యలో శ్రీరాముల వారి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ఇంటింటికి అక్షంతలు తీసుకోవడం జరుగుతుందని గ్రామస్థులు తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

## దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు నాలుగవ రోజు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణ



**జూలపల్లి,ప్రభాతవార్త :**
ప్రజాపాలనలో భాగంగా మంగళవారం రోజున జూలపల్లి మండలంలో పెద్దపూర్,కీచులాటపల్లి గ్రామాలలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.రెండు గ్రామాల్లో కలిపి 1141 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో వేణుగోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ ఆఫీసర్ రంగారెడ్డి,కీచులాటపల్లి సర్పంచ్ కొత్త శకుంతల రవి,తహసీల్దార్ బషీరుద్దీన్,ఎంపిఓ కిరణ్,కరెంటు ఏఈ అశోక్,ఆర్ఐలు సంపత్,సదయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ కొత్త లక్ష్మి,పంచాయతీ కార్యదర్శి రవీందర్,అంగన్వాడీలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నవ చైతన్య యూత్ అధ్యక్షునిగా ముస్కు శ్రీనివాస్



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
మండలంలోని గంగారం గ్రామపంచాయతీ లోని ఊషన్నపల్లి గ్రామానికి చెందిన నవచైతన్య యూత్ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. యూత్ ప్రెసిడెంట్‌గా ముస్కు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఉపాధ్యక్షులుగా అనుముల రాజిరెడ్డి,సహాయ కార్యదర్శిగా ఆకారపు రమణ రెడ్డి,కార్యదర్శిగా ముస్కు రామన్న,కోశాధికారిగా అనుముల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో గ్రామంలో ఉన్న పేద కుటుంబాలకు యూత్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. యూత్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు యూత్ సభ్యులతో కలిసి పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అయోధ్య రాముని తలంబ్రాల శోభాయాత్ర



**జూలపల్లి,ప్రభాతవార్త :**
జూలపల్లి మండల ంలోని అబ్బాపూర్ గ్రామంలో మంగళవారం రోజున అయోధ్య రాముని తలంబ్రాలు శ్రీ హనుమాన్ ఆలయంలో అర్చకులతో ప్రత్యేక పూజలు చేసి రాముని తలంబ్రాలను పల్లకిలో తీసుకెళ్లా,డీజే పాటలతో భక్తులు నాట్యం చేస్తూ భక్తులు వీధులన్నీ తిరుగుతూ ఘనంగా శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈర్ల మల్లేశం,ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు, జూలపల్లి ఉపసర్పంచ్ కొప్పుల మహేష్,పబ్బాల శంకర్,పసునూటి శ్రీనివాస్,బెజ్జంకి రమేష్, ప్రభాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


రాజన్న సిరిసిల్ల వార్త

# నిరుపేదలకు వరం ప్రజా పాలన కార్యక్రమం

**– జడ్పిటిసి నాగం కుమార్**

**చందుర్తి, ప్రభాతవార్త.**

ప్రజా పాలన కార్యక్రమం నిరుపేదలపురం లాంటిదని, ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల, ఎన్గల్, కిష్టంపేట గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. మహాలక్ష్మి, రైతు



భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అనివార్య కారణాల వలన దరఖాస్తులు ఇవ్వలేని వారు ఈ నెల 6వ తేదీ లోగా గ్రామ పంచాయతీలో అందజేయవచ్చని తెలిపారు. 95శాతం ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే వాటి పరిష్కారంకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ ప్రదీప్, సర్పంచ్‌లు లింగంపల్లి కరుణాకర్, లింగంపల్లి సత్యం, అంబిరి కల్పన నరేష్, కమలాకర్ రావు, ఏనుగుల జమున శ్రీనివాస్, ఎంపిటిసి మాదాసు వేణు, కవితా ప్రసాద్ తదితరులున్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్యాడ్ లతో పాటు పెన్నులను పంపిణీ చేశారు. చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిచిన మేడిపల్లి సత్యం కోరిక మేరకు నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకి ఉపయోగపడే పరికరాలను అందించాలన్న సంకల్పంతో మల్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వినయ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి, ఎంఎస్ మండల అధ్యక్షులు కోరేపు వెంకటేష్, జాఫర్, అనిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.



# ప్రజాపాలన కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లేతకారి రాజబాబు**



**కాళేశ్వరం, జనవరి 2, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాళేశ్వరం గ్రామ పంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లేతకారి రాజబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేస్తామన్న ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫేస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని అన్నారు. ఇందులో భాగంగానే రెండు గ్యారంటీలు ప్రభుత్వం ఏర్పాటు అయిన తొలి వారంలోనే రెండు పథకాలు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.10లక్షల ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు ప్రతి కుటుంబ లబ్దిదారులను ఎంపికచేసే ప్రక్రియలో భాగంగానే ప్రజాపాలన దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, కాళేశ్వరం గ్రామ పంచాయతీలోని కుటుంబ సభ్యులు వావారి వివరాలు దరఖాస్తులో పొందుపరిచిన ప్రతి అంశాన్ని దరఖాస్తుదారులు పూర్తి చేసి అధికారులకు ఇవ్వాలన్నారు. రేషన్‌కార్డులు లేనివారు నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ ఉపాధ్యక్షులు ఎస్‌కె తాజోద్దిన్, కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్‌కే హైదర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజాపాలన'లోని హామీలన్నీ అమలు చేయాలి

**చిట్యాల, జనవరి 2, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రజాపాలన'లోని ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేయాలని జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మండలంలోని నైన్‌పాక, జూకల్ గ్రామాలలో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన లబ్దిదారులందరూ విధిగా దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. సమావేశంలో సర్పంచ్‌లు పుట్టపాక మహేందర్, తొట్ల లక్ష్మి-ఐలయ్య, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఓడి బియ్యం, కళ్ల శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

# ఎమ్మెల్యేకు ఘన సన్మానం




**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

ట్రస్మా ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు మంగళవారం ఘన సన్మానం చేశారు. నియోజక వర్గంలోని అన్ని పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం స్థానిక గాయత్రి విద్యానికేతన్ హైస్కూల్‌లో ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్, ట్రస్మా నాయకులు ట్రస్మా మండల అధ్యక్షుడు శ్రీధర్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, క్రీసెంట్ విద్యా సంస్థల చైర్మన్ అయాజ్, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబును సన్మానించిన ఇనుకొండ వెంకట్ రెడ్డి

**మహాముత్తారం, జనవరి 2, ప్రభాతవార్త**

నూతన సంవత్సరాన్ని పురస్కరి ంచుకొని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు ప్రకటించారు. ఈసందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు శాలువాతో ఘన సన్మానం చేసినట్లు తెలిపారు.

# స్వగ్రామానికి చేరుకున్న జవాన్ మృతదేహం

- అధికారిక లాంఛనాలతో దహన సంస్కారాలు చేసిన సిఐఎస్ఎఫ్ అధికారులు
- పార్థివ దేహంపై పడి బోరున విలపించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు
- శివ కృష్ణా రెడ్డి పార్థివ దేహాన్ని మోసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**వేములవాడ, ప్రభాతవార్త:** రాజన్నసిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం జగ్గారావుపల్లికి చెందిన చాడ శివ క్రిష్ణా రెడ్డి రాజస్థాన్‌లోని డివోలిలో 6వ బెటాలియన్‌లో డాక్యుమెంటరీ సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న తరుణంలో ప్రమాదవశాత్తు డిసెంబర్ 16న కింద పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జనవరి 1న మృతి చెందగా, ఆయన మృతదేహాన్ని సిఐఎస్ఎఫ్ అధికారులు స్వగ్రామానికి తీసుకు రాగా యువకులు కొదురు పాక వద్ద జై జవాన్ అంటూ నినాదాలు చేస్తూ గౌరవ వందనం చేశారు. బైక్‌లతో ర్యాలీగా జగ్గారావుపల్లికి తీసుకు రాగా తల్లిదండ్రులు శివ కృష్ణా రెడ్డి మృతదేహంపై పడి బోరున విలపించారు. పార్థివ దేహాన్ని చూడటానికి చుట్టూ పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. గ్రామం నుంచి ఒరియం గొప్పగా గ్రామ చివరలోకి తీసుకెళ్లగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాసేపు శివ కృష్ణా రెడ్డి పార్థివ దేహాన్ని మోశారు. జైపూర్ నుంచి పార్థివ దేహంతో వచ్చిన సిఐఎస్ఎఫ్ అధికారులు శివ కృష్ణ రెడ్డి యూనిఫామ్‌ను జాతీయ జెండాను తల్లిదండ్రులకు అప్పజెప్పి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారు. కాసేపు గౌరవ వందనం చేశారు. బోయినపల్లి తహశీల్దార్ పుష్పలత కాంగ్రెస్ పార్టీ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్‌లు పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జైపూర్ నుంచి సిఐఎస్ఎఫ్ 6వ రిజర్వ్‌డ్ బెటాలియన్ అధికారులు సీనియర్ కమాండెంట్ నితినేష్ కుమార్, కమాండెంట్ ఏకే ఆశిష్ కుమార్ కుందన్, ఇన్స్పెక్టర్ కె.రామచంద్రాలు వచ్చి అధికారుల లాంఛనాలతో దహన సంస్కరణ చేశారు. డిపార్ట్మెంట్ తరుపున దహన సంస్కారాల కోసం 25వేల రూపాయలు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

## మ్యాడంపల్లి లో అయోధ్య శ్రీరామ అక్షింతల పంపిణీ



**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో మంగళవారం అయోధ్య శ్రీరామ అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు తమ పనులను పక్కనపెట్టి శ్రీ రాములవారి అక్షింతలను గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరిగి అందజేశారు. జై శ్రీరామ్ నామస్మరణతో యువతతో పాటు స్దానిక ప్రజాప్రతినిధులు కూడా ఉత్సాహంగా రాములవారి అక్షింతలను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ గంగా మహేశ్వరి, మాజీ సర్పంచ్ రౌతు రవి వర్మతో పాటు నాయకులు ముదిగంటి రాజిరెడ్డి, కొక్కెర మల్లేష్ యాదవ్, కొండల్ రెడ్డి, గుర్రం సురేష్, లక్ష్మణ్, శ్రీకాంత్, మల్లేశం, నరేష్, బ్రహ్మేంద్ర, మోహన్ పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో సంక్షేమ ఫలాలు ప్రజల చెంతకు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్




**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రజా పాలనతోనే సంక్షేమ ఫలాలు ప్రజల చెంతకు చేరుతాయని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో నిర్వహించే ప్రజా పాలన కార్యక్రామానికి ముఖ్య అతిథిగా విచ్చేసి,మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలంగాణ ప్రజలు తమ పార్టీ నమ్మకం పెట్టుకోని, అధికారం కట్టబెట్టారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్ని వంద రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మిగితా గ్యారంటీలను పూర్తి చేస్తామన్నారు. ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు అందనీ వారు దరఖాస్తు చేసుకోవాలనీ, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం అందేవరకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా పాలనలో ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని, ఏమైనా ఇబ్బందులు తలెత్తుతే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదిరే శ్రీనివాస్, తహసీల్దార్ విజయప్రకాష్‌రావు,ఎంపీడీవో రామకృష్ణ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 8న రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో

# ప్రజావాణి నిర్వహణ


**గోదావరిఖని, ప్రభాతవార్త:** 8న సోమవారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తాను పాల్గొంటానని కలెక్టర్ తెలిపారు. ప్రజలు రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలను తెలుపుతూ ఆర్జీలను సమర్పించవచ్చని తెలిపారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని అధికారులు, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఈనెల 8న ఉదయం 10గంటల నుంచి అందుబాటులో ఉండే విధంగా సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రైతులు ముందుగానే మార్కెట్‌కు వచ్చి ఆధార్‌కార్డును అనుసందానం చేసుకోవాలి.. ఎడిఎం పద్మావతి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌ను మంగళవారం జిల్లా మార్కెటింగ్ అధికారిని వి పద్మావతి సందర్శించారు. పత్తి అమ్మకానికి వచ్చిన రైతులకు కనీస మౌళిక వసుతులు పత్తి ప్రభుత్వ మద్దతు ధరలకు కొనుగోళ్ల జరుగుతున్న విషయాలను పరిశీలించారు. మార్కెట్ పరిధిలోని సమస్త గ్రామాల పత్తి రైతులు తమ పత్తిని అమ్ముకునే ఒక రోజు ముందు సంబంధిత జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న మార్కెట్ యార్డు నందు లేదా మార్కెట్ పరిధిలోని నోటిఫై చేయబడిన పత్తి మిల్లుల యందు భారత పత్తి సంస్థ (సిసిఐ)కి పత్తి అమ్ముకునే రైతులు తమ ఆధార్ కార్డులను వెంట తీసుకునివచ్చి అనుసంధానం చేసుకోవాలని జిల్లా అడిషనల్ మార్కెటింగ్ అధికారిని పద్మావతి అన్నారు. 0పత్తి అమ్ముకునే రైతులకు ఒక రోజు ముందుగానే ఆధార్‌కు సంబదిత రైతు మొబైల్ నెంబర్ అనుసంధానం కాబడినదా.. లేక మీ అధార్‌కార్డు ఏ ప్రభుత్వ రంగ బ్యాంకుకు అనుసంధానం కాబడిందో తెలుసుకుని మరుసటిరోజున పత్తి అమ్మకానికి రైతులు రావాలని ఎడిఎం పద్మావతి రైతులకు విజ్ఞప్తి చేసారు. మార్కెట్‌లో, మిల్లుల్లో పత్తి అమ్ము కునే సమయంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు కలగవని పద్మావతి వెల్లడించారు. పత్తి అమ్ముకునే రైతులు ఆధార్ కార్డు అనుసంధానం చేసే విషయాన్ని మార్కెట్ కార్యదర్శులు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆమె ఆధేశించారు.

## టెక్స్ టైల్ నిరవధిక బంద్



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం టెక్స్‌టైల్ పార్క్‌లో నిరవధికంగా బంద్ చేపట్టనున్నట్లు టెక్స్‌టైల్ పార్క్ అధ్యక్షుడు అన్నల్దాస్ అనిల్ ప్రకటించారు. గత కొద్ది రోజులుగా భారత దేశంలో వస్త్ర ఉత్పత్తులు పేరుకుపోవడం వల్ల, కొత్త ఆర్డర్లు రాకపోవడం కారణంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు పార్క్ యాజమానులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త:** అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలో 14వ వార్డు న్యూ అర్బన్ కాలనీలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత ్వ విప్ మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి 10లక్షల వరకు పెంపు వంటి హామీలను అమలు చేయడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన సమయంలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులతోపాటు ప్రజలు తమకు ఉన్న ఇతర సమస్యలపై దరఖాస్తులు సమర్పిస్తే వాటిని ప్రత్యేక కౌంటర్ల ద్వారా సేకరించి, సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. పాలనలో మార్పు కావాలని ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. తన గెలుపులో భాగస్వామ్యమైన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు. ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందించే విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు.



## ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును స్వీకరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మున్సిపాలిటీలోని 19వ వార్డు అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు చేసుకుంటున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ గ్యారెంటీలతోపాటు ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులను ప్రతి రోజూ ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం వార్డు సభ మొదలైనప్పటి నుంచి జనవరి 6 వరకు ఉంటుందని తెలిపారు. ప్రజలు దరఖాస్తులు సమర్పించిన తరువాత వారికి ఏ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారో తెలియజేస్తూ అందిస్తున్న రశీదును కలెక్టర్ పరిశీలించి, సదరు రశీదును జాగ్రత్తగా భద్ర పరుచుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులున్నారు.



# జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ ఏర్పాటు

**- కలెక్టర్ పమేలా సత్పతి**





**కరీంనగర్, ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో చేసిన ఖర్చు, డబ్బు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ పట్టివేతకు సంబంధించిన సమాచారం ఆధారంగా ప్రాథమిక నివేదిక సమర్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలోని ఎన్నికల వ్యయ సున్నితమైన నియోజకవర్గాలు, ప్రాంతాలను గుర్తించుటకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పమేలా సత్పతి పోలీసు అధికారుల ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. ఈ కమిటీలో జిల్లా రెవెన్యూ శాఖతో పాటు పోలీసు, ఐటీ, జీఎస్టీ, బ్యాంకులకు చెందిన నిర్దేశిత అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. పైన తెలిపిన శాఖలకు ఎందిన అధికారులు డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీలో సభ్యులుగా ఉండి గత అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికల సమయంలో ఖర్చు చేసిన డబ్బు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీ పట్టివేతలు సమాచారం ఆధారంగా ప్రాథమిక నివేదిక ఏర్పాటు చేయాలన్నారు. ఆ నివేదిక ఆధారంగానే జిల్లాలోని సున్నితమైన వ్యయ అసెంబ్లీ నియోజకవర్గాలు, ప్రాంతాలను ఎన్నికల సంఘం గుర్తించి తదనుగుణంగానే, వాటిని ప్రత్యేకంగా పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా సాగేలా చూస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పి.శ్రీనివాసరావు, ఏసీపీ పి.కిష్టయ్య, ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారి ఆర్.రాజేష్, జీఎస్టీ అధికారి వి.మదనయ్య, లీడ్ డిస్ట్రిక్ట్‌మేనేజర్ ఆంజనేయులు, ఎలక్షన్ డీటీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్, ప్రభాతవార్త:** అభయహస్తం 6 గ్యారెంటీ పథకాల ద్వారా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను పేదలు లబ్ధి పొందేందుకు చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. మంగళవారం కరీంనగర్ పట్టణంలోని ఖాన్‌పూర్, అశోక్‌నగర్ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్ కార్డు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తు ఫారాలను తప్పులు లేకుండా నింపి అధికారులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ నాంపల్లి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి

**- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- మామిడిపల్లి ఆలయంలో సమన్వయ సమావేశానికి హాజరు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వరా స్వామి అనుబంధ దేవాయలమైనా మామిడిపల్లి శ్రీ సీతారామస్వామి ఆలయ అవరణలో ఫిబ్రవరి 3న జరిగే మాఘ అమవాస్య జాతర ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి ఆలయ అవరణలో మాఘ అమవాస్య జాతర ఏర్పాట్ల పై సమన్వయ సమావేశం నిర్వహించగా జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణతో కలిసి సమావేశానికి హాజరైనారు.ముందుగా అర్చకులు వేదామంత్రోచ్ఛరణాలతో వారికి ఘన స్వాగతం పలికారు.స్వామి వారి ఆలయంలో పూజలు చేయగా, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికలో ఆయాశాఖ అధికారులు జాతరకు వచ్చే భక్తులకు కల్పించే సౌకర్యాలను,ఏర్పాట్ల పై సమీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అత్యంత పురాతన దేవాలయంలో అనాదిగా వస్తున్న ఆచార సంప్రదాయాలలో భాగంగా మాఘ అమవాస్యను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. రాములగుట్ట క్షేత్రాన్ని అద్యాత్మిక భావన కలిగేలా అధికారులు చూడాలని వివరించారు. అంతేకాకుండా వివిధ జిల్లాల నుండి సుమారు 20 వేల నుంచి 30 వరకు భక్తులు రానున్న నేపథ్యంలో



అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రధానంగా ఆలయ అరుణలో సీసీ కెమెరాలు,పారిశుధ్యం, బారికెడ్స్, మంచినీటి సరఫరా,ప్రజా ఆరోగ్యం,పోలీసు సమన్వయంతో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇక్కడ సర్పంచ్ కొక్కుల భారత, తహసీల్దార్ విజయ్‌ప్రకాష్‌రావు,ఆలయ ఈవో కృష్ణప్రసాద్,ఎంపీపీ చంద్రయ్యగౌడ్, ఎంపీడీవో రామకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ శ్రీరాములు, ఆలయ ఇంచార్జీ నరేందర్,జూనియర్ అసిస్టెంట్ కమలాకర్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి,అర్చకులు కృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం టెక్స్‌టైల్ పార్క్‌లో కార్మికులకు ప్రయోజనం చేకూరే విధంగా చర్యలు చేపట్టాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ**

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వం టెక్స్‌టైల్ పార్క్‌లో కార్మికులకు ప్రయోజనం చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ విజ్ఞప్తి చేశారు. టెక్స్‌టైల్స్ పార్క్‌లో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు, యాజమానుల వైఖరి వలన టెక్స్‌టైల్ పార్క్‌లో కార్మికుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని అన్నారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్లతో ప్రత్యక్షంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ వస్త్ర పరిశ్రమ అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటూ పరోక్షంగా వస్త్ర పరిశ్రమను, కార్మికుల ఉపాధిని సంక్షోభంలోకి నెట్టి వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతంరాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం సమగ్రంగా సమీక్ష జరిపి ప్రత్యామ్నాయంగా దిద్దుబాటు చర్యలు తీసుకొని, కార్మిక ప్రయోజనాల కోసం



చర్యలు చేపట్టి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో టెక్స్‌టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు అక్కల శ్రీనివాస్, ఆడేపు రవి, శుభ శేఖర్, రాజమల్లు, నాగయ్య, రాజశేఖర్, మనోహర్, శ్రీనివాస్, సత్యనారాయణ, కనకయ్య తదితరులున్నారు.

కరీంనగర్ వార్త

**జోరుగా కొనసాగుతున్న ప్రజా పాలనలో పాల్గొన్న**

# ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్తన్న



**- మహాత్మనగర్,మన్నెంపల్లి,మల్లాపూర్ సుడిగాలి పర్యటన**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమం మండలంలో జోరుగా కొనసాగుతుంది. మండలంలోని మహాత్మనగర్ ,మన్నెంపల్లి,మల్లాపూర్ గ్రామాల్లో గ్రామ సభలు మంగళవారం నిర్వహించారు..ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హజరై మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తు తీసుకోవాలని అన్నారు. మహాత్మనగర్,మన్నెంపల్లి,మల్లాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వ గ్యారెంటిపథకాలకు దరఖాస్తు చేసుకుంటున్న వారి వివరాలు అడిగితెలుసుకున్నారు. అర్హులందరికి గ్యారెంటీ పథకాలు అందేల కృషి చేస్తానని అన్నారు. ప్రజా పాలనకు వచ్చే ప్రతి దరఖాస్తును తీసుకోవాలని, దరఖాస్తులను తిరస్కరించంటానికి వీలులేదన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ,పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో యంపీపీ కేతిరెడ్డివనితా, సర్పంచ్ జక్కని శ్రీవాణి, మేడి అంజయ్య,మండల అధ్యక్షులు, మోరపల్లి రమణారెడ్డి, నాయకులు బుదరావు శ్రీనివాస్, సమద్, గూడ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన కోరా జాన్సన్ విద్యార్థులు

**కరీంనగర్ ప్రభాతవార్త:** డిసెంబర్ నెలలో జరిగిన ఎటిసెలైన్ కాలనీలో జరిగిన రాష్ట్ర డబ్బాల్ పోటీలో కరీంనగర్ జిల్లా విద్యాసాగర్ కోరా జా జాన్సన్ విద్యార్థులు పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు జే.కౌశిక్, ఎల్.గీతిక అనే విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల జనవరి 5 నుండి 7వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలు హర్యానాలోని షాహిద్‌మాదన్ లాల్ డింగ్రా స్టేడియంలో గోహన అనే గ్రామంలో జరుగనున్నాయి. ఇందులో కౌశిక్, గీతిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం, హరికృష్ణ, పంగళ సంతోష్‌రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఆటల్లో విశేష ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల నుండి జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు వెలుతున్న విద్యార్థులకు వారిలో ఆట విధానాన్ని నేర్పి తగిన శిక్షణ ఇచ్చి ప్రతి విద్యార్థి యొక్క ప్రతిభను ఆటలలో నేర్పరితనాన్ని వెలికితీసిన పీఈటి మర్గరాజుని తగిన ప్రోత్సాహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. సింహాచలం హరికృష్ణ, కోరా జాన్సన్ విద్యార్థులకు ఇలా అన్ని ఆటల్లో ముందుండాలని ఆకాంక్షించారు.



## సింగరేణి పరిశ్రమకు విముక్తి లభించింది

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి పరిశ్రమకు విముక్తి లభించిందని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సిఅండ్ఎండిగా ఎన్.శ్రీధర్ గత తొమ్మిది సంవత్సరాలుగా చట్ట వ్యతిరేకంగా కొనసాగించడంతో సింగరేణి పరిశ్రమలో విచ్చలవిడిగా రాజకీయ జోక్యం పెరిగిందని, నిధుల దుర్వినియోగం జరిగిందని, కోట్లాది రూపాయల కుంభకోణాలు జరిగాయని అన్నారు. సింగరేణి పరిశ్రమను రక్షించుకోవడానికి, కార్మికుల హక్కుల సంరక్షణకు సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘం న్యాయ పోరాటం కొనసాగిస్తే అక్రమంగా బదిలీలు చేయడం, జీత భత్యాలను, అలవెన్స్‌లను కోల్పోవడం జరిగిందని, మానసిక వేధింపులకు గురి చేశారని, ఛార్జి షీట్లతో ఇబ్బందులు పెట్టారని, అన్నింటికి భరించి అంతిమంగా ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయ వ్యవస్థ గెలిచిందని, అందుకే ఈ సంబురాలు జరిపామని తెలిపారు. 9 సంవత్సరాలలో అవినీతి కుంభ కోణాలపై సిబిఐ ద్వారా దర్యాప్తు జరిపించి, బాధ్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వై.సారంగపాణి, సాయవేణి సతీష్, తాట్ల లక్ష్మయ్య, పోతరాజు భాస్కర్, నీలం శ్రీనివాస్, రాపోలు వజ్ర వేణు, బోడకుంట రాజేశం, ఎల్లావుల కోటయ్య, చీకట్ల మల్లేశం, ఆరెల్లి శ్రీకాంత్, బండి మైపాల్, నగేష్, బండారి శ్యాంసుందర్, గుండబోయిన భూమయ్య, చెన్నూరి రమేష్, లక్ష్మణ్ తదితరులున్నార్లు

## నిరుపేద కుటుంబానికి 50 కిలోల సన్న బియ్యం వితరణ

సిరిసిల్ల (ముస్తాబాద్), ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండల కేంద్రంలో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన మోతే నరేష్ అనే యువకుడు గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై వారం రోజుల క్రితం మృతి చెందాడు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి నర్సింలు, మృతుని ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి సహాయంగా 50 కిలోల సన్న బియ్యం అందజేశారు. నిరుపేద కుటుంబాలకు తోచిన సహాయం అందజేస్తూ అండగా ఉండటం పట్ల పలువురు అభినందించారు. ముస్తాబాద్ మండల ప్రజాప్రతినిధులు కనీసం మా నిరుపేద కుటుంబాన్ని పరామర్శించకపోవడం, తమను ఎంతో ఆవేదనకు గురి చేసిందని మృతుడి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎన్నికలు ఉంటే ఎంతో హడావుడి చేసే నాయకులు... ఆపద వస్తే చూసి చూడనట్టుగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాతలు స్పందించి, నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని నాయకులు కోరారు. మృతునికి భార్య, రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సద్ది మధు, ముక్క నర్సయ్య, మచ్చ కొండయ్య, మాదూరి కిషన్, జంగం త్రినేత్రం తదితరులున్నారు.

## ప్రజల వద్దకే ప్రజా పాలన

ముస్తాబాద్, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను తొంభై రోజుల్లో అమలు చేయాలని ప్రజా పాలనతో నిరుపేదల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. మండలంలోని మద్దికుంట, మోహినికుంట, కొండాపూర్, రామలక్ష్మణపల్లె గ్రామాల్లో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటీ దరఖాస్తుల సభలను ఆయన సందర్శించి, దరఖాస్తులు చేసుకుంటున్న స్థానికులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సభల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో అధికారులకు సహకరిస్తూ దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు చేయూతనిచ్చేందుకే తమ ప్రభుత్వం ప్రజా పాలన చేపడుతుందని పేర్కొన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, బిసి సెల్ మండల అధ్యక్షుడు శీల ప్రశాంత్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఎదునూరి భాను చందర్, మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షుడు కొండయ్య, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి, కర్ణాకర్, అన్నం శ్రీధర్ రెడ్డి, బషీర్, దేవి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం గౌడ్, రామచంద్రం, భరత్ తదితరులున్నారు.

## కేకే మహేందర్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత కెటిఆర్‌కు లేదు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ అధికారం దూరమైందని బిఆర్ఎస్ నాయకులు విచక్షణ కోల్పోయి అధికార పార్టీ నాయకులు కేకే మహేందర్ రెడ్డిపై బిఆర్ఎస్ అనుచిత వ్యాఖ్యలు చేయడం పబ్బం గడుపుకోవడం కోసమేనని అన్నారు. మాట ఇస్తే కాంగ్రెస్ తప్పకుండా ఆ మాటను నెరవేరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విలీన గ్రామాలను కాపాడుకుంటుందని అన్నారు. దయ్యాలు వేదాలు వల్లిస్తే ఎలా ఉంటుందో బిఆర్ఎస్ తీరు అలా ఉందని అన్నారు. బతుకమ్మ చీరల్లో దోపిడీ, ఇసుక దోపిడీ నిజం కాదా అని ప్రశ్నించారు. కేకే దోపిడీని ప్రశ్నిస్తున్నందుకే బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో నియోజక వర్గంలోని బిఆర్ఎస్ దోపిడీ బట్టబయలు అవుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ల శ్రీకాంత్, మునిగల రాజు, పరుశ రాములు, చుక్క శేఖర్, సుద్దాల శ్రీనివాస్, వాసు, చోటు, శ్రీనివాస్, మండల మహిళా అధ్యక్షురాలు హారిక రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## రక్తదానం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కోడి బాబు శనివారం రోజున ప్రమాదానికి గురి కాగా, తలకు గాయాలై చంద్ర న్యూరో ఆసుపత్రి కరీంనగర్ లో చికిత్స పొందుతుండగా, చిన్న లింగాపూర్‌లో పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు హరికృష్ణ రెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆపదలో ఉన్న వ్యక్తికి రక్త

## ప్రజా పాలన వార్డు సభలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ పరిధిలో బుధవారం ఉదయం 33, 34, 35, 36 డివిజన్లలో, మధ్యాహ్నం 37, 39, 40 డివిజన్‌లలో ప్రజా పాలన వార్డు సభలు నిర్వహించనున్నట్లు రామగుండం నగర కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్ తెలిపారు, పరిపాలన కారణాల వలన బుధవారం నిర్వహించాల్సి ఉన్న 38వ డివిజన్ వార్డు సభను శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కాగా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో మంగళవారం వరకు 25వేలకు పైగా అభయ హస్తం దరఖాస్తులు వచ్చాయి. మంగళవారం 25, 26, 27, 28, 30, 31, 32 డివిజన్‌లలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సభల్లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్ రావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## శాశ్వత సదరం సర్టిఫికేట్ ఉన్న వారు మళ్లీ సదరం క్యాంప్ హాజరు కానవసరం లేదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని దివ్యాంగులు శాశ్వత సదరం సర్టిఫికేట్ ఉన్న వారు మళ్లీ సదరం క్యాంప్ కోసం స్లాట్ బుక్ చేసి హాజరు కావాల్సిన అవసరం లేదని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హత గల దివ్యాంగులు కొత్తగా మొదటి సారి సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, గతంలో తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్న వారు రెన్యూవల్ కోసం మాత్రమే మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకొని సదరం క్యాంప్‌కు హాజరు కావాలని డిఆర్‌డిఓ. శ్రీధర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రతి ఉద్యోగి బదిలీ సహజమే

## - ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్

## - బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ముత్తారం, (ప్రభాతవార్త).



ప్రతి ఉద్యోగి బదిలీ సహజమేనని ఖమ్మంపల్లి సర్పంచ్ సముద్రాల రమేష్ అన్నారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించిన అనురాధ ఇటీవల మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కుందారం హైస్కూల్‌కు బదిలీ అయ్యారు. అదేవిధంగా ఇదే పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేసిన మల్క భాస్కర్ రావు హెచ్ఎంగా పదోన్నతిపై తాడిచర్ల జడ్పిహెచ్ఎస్‌కు బదిలీ అయ్యారు. కాగా వీరికి మంగళవారం ఖమ్మంపల్లి జడ్పిహెచ్ఎస్ ఆవరణలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మంపల్లి సముద్రాల రమేష్ వాణీలు వారికి శాలువాలు కప్పి, పూలబొకే అందజేసి, మెమొంటోలు ఇచ్చి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా తోటి ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి అన్నాక బదిలీ, పదవీ విరమణ సహజమని, ఎక్కడ విధులు నిర్వహించి, మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని, మంచి గుర్తింపును సాధించాలని, తద్వారా తోటి వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్ఎం డి.రాంబాబు, ఉపాధ్యాయులు కొమురయ్య, శ్రీనివాస్, సునీల్, నరేష్, ప్రసుమతి, పూర్ణ చందర్, చంద్రు నాయక్, విద్యా కమిటీ చైర్మన్ బగ్గని మొగిలి, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ 10ను విజయవంతం చేద్దాం

## -జిల్లా అధికారుల సమావేశంలో ఎసిపి వెంకటేశ్వర్లు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త.

ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా జనవరి 1వ తారీఖు నుంచి 31వ తారీఖు వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ 10ను ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని కార్యక్రమ ఇన్‌ఛార్జి ఎసిపి చిలుకూరి వెంకటేశ్వర్లు, వివిధ డిపార్ట్‌మెంట్‌లకు చెందిన అధికారులను కోరారు. రామగుండం కమీషనరేట్‌లో వివిధ ప్రభుత్వ శాఖలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని, దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కని అన్నారు. భిక్షాటన చేస్తున్న వారి గురించి, బాల కార్మికుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్‌కు చెందిన 1098, 112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ప్రతీ పోలీస్ డివిజన్ స్థాయిలో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌తోపాటు నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్‌మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్లు క్షుణ్ణంగా పరిశీలించి, కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని, స్కూల్స్‌కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లిదండ్రులకు నచ్చ జెప్పి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, బాల కార్మిక నిర్మూలన శాఖ, బాలల సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతోపాటుగా బాల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్‌లు శ్రీధర్, వహీద్, జిల్లా సంక్షేమాధికారులు రవూఫ్ ఖాన్, చిన్నయ్య తదితరులున్నారు.



# కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

పెద్దపల్లి, (ప్రభాతవార్త.



కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. అందుకే గత ప్రభుత్వాన్ని గద్దె దింపి, ప్రజలు ఈసారి కాంగ్రెస్ పట్టం గట్టారని అన్నారు. పెద్దపల్లి మండలంలోని సబ్బితం గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అభయ హస్తం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీల్లో రెండింటిని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు చేశామని, గ్యారెంటీల్లోని మిగిలిన పథకాలను అమలు పరిచేందుకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, ప్రతీ ఒక్కరూ దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహశీల్దార్ రాజ్‌కుమార్, సర్పంచ్, ఎంపిటిసి, ఉప సర్పంచ్, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# ప్రజాపాలనలో.. కోవిడ్ నిబంధనలు పాటించే విధంగా అధికారులు చర్యలు తీసుకోండి..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), (ప్రభాతవార్త:

రాష్ట్రంలో అనేక జిల్లాలలో గత నెల రోజులుగా కోవిడ్ కేసులు నమోదు అవుతున్నాయని, వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలకు అందుబాటులో ఉన్న ఎంజిఎం ఆసుపత్రిలో 25మందికిపైగా కరోనా ఆక్టివ్ కేసులు నమోదు అయినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ వెల్లడించినప్పటికి హుజురాబాద్ డివిజన్‌లోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో గత వారం రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి దృష్టిలో పెట్టుకుని అర్హులైన లబ్దిదారులకు ఆరు సంక్షేమ పథకాలను అమలు చేయడానికి దరఖాస్తులు తీసుకుంటున్నారని ఎక్కడ కూడా కోవిడ్ నిబంధనలు పాటించడం లేదని, అధికారులు దీనిపై దృష్టి సారించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ తక్కల్లపల్లి సత్యనారాయణరావు జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. దరఖాస్తు ఫారాల కన్న ప్రజల ప్రాణాలు ముఖ్యమని, ప్రజాపాలన పేరుతో ప్రజల ప్రాణాలను పణంగా పెట్టరాదని సత్యనారాయణ రావు కోరారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో కరోనా లక్షణాలు కనిపిస్తున్నాయని, ప్రతి పది మందిలో జలుబు, దగ్గు, జ్వరం అనేక లక్షణాలతో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ఆసుపత్రులలో కరోనా కేసులు నమోదవుతున్న దృష్ట్యా ఎక్కువ ప్రజలు గుమిగూడేకాడా కనీసం మాస్కులు ధరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సత్యనారాయణరావు విజ్ఞప్తి చేసారు.

# ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుంది

ముత్తారం, (ప్రభాతవార్త.



ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పక నెరవేరుస్తుం కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొని ప్రజల నుంచి అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ దరఖాస్తులు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇస్తామన్న ఆరు గ్యారెంటీలతోపాటు మేనిఫెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేసే బాధ్యత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని చెప్పారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రభుత్వ ఏర్పడిన వెంటనే రెండు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పది లక్షల ఆరోగ్యశ్రీ పథకం అమలు చేయడం జరిగిందని, మిగతా గ్యారెంటీల్లో పథకాలను అమలు చేసేందుకు ఈ ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వం అందించనున్న పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపిఓ వేణుమాధవ్, సర్పంచ్ పులిపాక నగేష్, ట్రాన్స్‌కో ఏఇ హనుమదాస్, ఏఇ ప్రణవ్, లైన్ మెన్ కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు గంగుల కుమార్, కూరాకుల పర్వతాలు తదితరులున్నారు.

# హెచ్‌పిసిఎల్, గ్యాస్ ప్లాంట్ ఎదుట నిరసన తెలిపిన లారీ డ్రైవర్లు..

కమలాపూర్, (ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మోటార్ వాహనాల చట్టం 140/2 ను రద్దు చేయాలంటూ హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని హెచ్‌పిసిఎల్, గ్యాస్ ప్లాంట్ ఎదుట హెచ్‌పిసిఎల్ గ్యాస్ ప్లాంట్ లో పనిచేయుచున్న లారీ డ్రైవర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లారీ డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షులు ప్రతాప్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మోటార్ చట్టాలలో వాహనానకు ప్రమాదం జరిగిన సమయంలో ఎదుటివారు మరణించిన, డ్రైవర్ వాహనం వదిలి వెళితే వారిపై కేసు నమోదు, 10 సంవత్సరాల జైలు శిక్ష, 7 లక్షల రూపాయల జరిమానా విధించే నూతన చట్టంను తొలగించాలని నిరసన వ్యక్తం చేశారు. డ్రైవర్ల బతుకు రోడ్డు మీది బతుకు అవుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు తిరుగుతూ డ్రైవర్ వృత్తి చేస్తు ఉండే డ్రైవర్లు ఎక్కడో ఒక చోట, ఎదుటివారి తప్పిదం వలన లేదా ఏదో కారణం చేత ఆక్సిడెంట్ అయినట్లయితే ఇది వరకు రెండు సంవత్సరాల జైలు శిక్ష ఉండేది కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 140/2 జీవోను తీసుకువచ్చి యాక్సిడెంట్ లో అవతలి వ్యక్తి మరణించినట్లయితే 10 సంవత్సరాల జైలు శిక్ష, ఏడు లక్షల జరిమానా చెల్లించడం జరుగుతుంది, కానీ ఒక డ్రైవర్ ఒక సంవత్సరం మొత్తం పనిచేసిన కుటుంబ ఖర్చులు పోను లక్ష రూపాయలు మిగలడమే అతి కష్టం అన్నారు. కనుక కేంద్ర ప్రభుత్వం ఇట్టి జీవోను వెంటనే రద్దు చేసి డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీవోను రద్దు చేసేంత వరకు సమ్మె విరమించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ గ్యాస్ ప్లాంట్, డ్రైవర్ల అసోసియేషన్ అధ్యక్షులు ప్రతాప్, అధ్యక్షులు వంగ కిరణ్, క్యాషియర్ శ్రీనివాస్, రమేష్, రంజీత్, సాంబరావు, సాయి కుమార్, సంపత్, శంకర్, అంజి, రవీందర్ రెడ్డి, కిరణ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లంబాడితండాలో ఆరు గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ

ఓదెల, ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీల అమలుకై ఓదెల మండలంలోని లంబాడి తండాలో మంగళవారం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.... తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి అభయహస్తం కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, ఈ పథకాల కొరకు అందరూ దరఖాస్తు చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్మోహన్ రెడ్డి, ఎంపిపి రేణుకాదేవి, తహశీల్దార్ కె. యాకన్న, సర్పంచ్ గుగులోతు లక్ష్మి వస్త్రం నాయక్, ఉప సర్పంచ్ గుగులోతు నిమ్మా నాయక్, వార్డు సభ్యులు గుగులోతు లింగేష్, భూక్య చెవి, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇతర అధికారులు, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కోసం అర్హులందరూ ధరఖాస్తు చేసుకోవాలి : చిర్ర ప్రవీణ్

కొడిమ్యాల,ప్రభాతవార్త :

సంక్షేమ పథకాల కోసం అర్హులందరూ ధరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ దళిత విభాగం రాష్ట్ర కన్వీనర్ చిర్ర ప్రవీణ్ కోరారు. మంగళవారం కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ధరఖాస్తులు స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చిర్ర ప్రవీణ్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ప్రజాపాలన ధరఖాస్తు ఫారాలను అధికారులు అందజేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు కోసం నిరంతరం ధరఖాస్తు చేసుకునే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్‌రెడ్డి, నోముల తిరుపతిరెడ్డి, మోదిగంపెల్లి సురేష్, చిర్ర సురేష్, చిర్ర ప్రసాద్, గంగాధర లచ్చయ్యలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలకు ఎంపికైన జిల్లా పోలీసులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకు గాను రాష్ట్రప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలను ఎంపికైన జిల్లా పోలీసులు. పోలీస్ పతకాలను ఎంపిక అయినవారిని అభినందించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్. విధి నిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ శాఖలో విశేషమైన సేవలందింనందుకు గాను రాష్ట్రప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలకు ఎంపిక కాబడిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. పతకాలకు ఎంపిక కాబడిన వారు 1.సందాని ఎఎస్ఐ–1726 ట్రాఫిక్ స్టేషన్ (సేవా పతకం), 2. ఆంజనేయులు ఎఎస్సై–1870 మెట్‌పల్లి (పోలీస్ స్టేషన్ సేవా పతకం), 3.రవీంధర్ ఎఆర్ఎస్సై–1870 డార్- జగిత్యాల సేవా పతకం), 4.తిరుపతి హెడ్ కానిస్టేబుల్–240 కోరుట్ల పోలీస్ స్టేషన్ సేవా పతకం), 5. బహదూర్షా హెడ్ కానిస్టేబుల్–240 వెల్గటూర్ పోలీస్‌స్టేషన్ సేవా పతకం) వార్లు ఎంపికయ్యారు.

## నూతన జంటను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం

కరకగూడెర,ప్రభాతవార్త:

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలోని భట్టుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు బరపటి వెంకన్న పద్మ దంపతుల కుమారుడు సంపత్‌కుమార్ పావని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**జగిత్యాల పట్టణ,ట్రాఫిక్**

**పోలీస్ స్టేషన్లను**

**ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా**

**ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ పరికరాలను, పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్‌హెచ్‌వో, రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్‌లను పరిశీలించారు. అలాగే కోర్టు విధులు నిర్వహించే అధికారుల రూమ్‌లో రికార్డ్స్ భద్రపరుచుట, 5ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24న7 గస్తీ నిర్వహించాలని సిబ్బంది తమకు కేటాయించిన కాలనీల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిసి కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతో పాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్, ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం, సిబ్బంది పాల్గొన్నారు.

## వైష్ణవి జూనియర్ కళాశాలలో షీటీంపై విద్యార్థినిలకు అవగాహన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా ఆదేశాల మేరకు వైష్ణవి జూనియర్ కళాశాల జగిత్యాలలో షీటీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మహిళలు హక్కులు, రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీటీం పోలీస్ హెల్ప్ లైన్‌సెంటర్ 8712670723కు లేదా డయల్ 100 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం ఎఎస్సై వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, పూజిత, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలకు అనూహ్యస్పందన

అశ్వాపురం,జనవరి02,ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిపె .స్టోలో పొందుపరిచిన మహాలక్ష్మి రైతుభరోసా ఇందిరమ్మ ఇండ్లు గృహజ్యోతి చేయూత గ్యారెంటీలను అమలు పరచేందుకు నిర్వహి స్తున్న ప్రజాపాలన గ్రామసభ లకు ప్రజలనుండి అనూహ్య స్పందన అభిస్తుంది. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మొండికుంటలో సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభను ఎంపీపీ ముత్తినేని సుజాత కేక్ కట్ చేసి ప్రారంభించి గ్రామప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మొండికుంటలోవున్న 902కుటుంబాలలో 733మంది వివిధ పథకాలకు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్ ఎంపీటీసీ కమటం నరేష్ ఎంపీడీఓ వరప్రసాద్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**పదోన్నతుల ప్రక్రియ వేగవంతం**

**ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేస్తాం**

**మూసిన బడులు తెరిపిస్తాం**

**టిఆర్‌టిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో పట్టభద్రుల**

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి టిఆర్‌టిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రానికి నీళ్లు నిధులు నియామకాల్లో వివక్షపై అవగాహన పెంపొందించి, తెలంగాణ ఉద్యమంలో ఉపాధ్యాయులు, కీలకపాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తే మరిన్ని పెరిగిపోయాయన్నారు. విద్య రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బోధన సిబ్బంది, మౌలిక వసతుల కల్పన ప్రభుత్వ బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం దశాబ్ద కాలంగా ప్రజలను ఓటర్ల రూపంలో చూశారని, ఆంగ్ల మార్గంలో ఉచిత నిర్బంధ విద్య కేవలం ప్రకటనలకే పరిమితమైందన్నారు. నిరుపేదల పిల్లలకు ఆంగ్ల మాద్యమంలో బోధన అందకపోవడంతో ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతున్నారని, దీంతో ప్రభుత్వ విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని విద్యార్థులు లేరని పాఠశాలలు మూసివేయడంతో నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడంతో పాటు నిరుపేదల వర్గాల పిల్లలకు ఆంగ్ల మాద్యమంలో ఉచిత విద్యాభోధన అందకుండా పోయింది. పాఠశాలల్లో విద్యార్థులు లేరని క్రమబద్ధీకరణ నెపంతో ఉపాధ్యాయులు సంఖ్యను కుదించారు. సిఎం రేవంత్‌రెడ్డి ఇటీవలె విద్యాశాఖపై సమీక్ష నిర్వహించాలని, ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేసి ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇచ్చారు.



# ప్రజాపాలన కార్యక్రమం చిత్తశుద్ధితో నిర్వహించాలి

## –ఇంచార్జి ఆర్డీఓ రాజేశ్వర్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

'ప్రజాపాలన' కార్యక్రమం చిత్తశుద్ధితో నిర్వహించాలని ప్రజలు దరఖాస్తు పూరించే టప్పుడు సిబ్బంది, అధికారుల సరిచూడాలని ఇంచార్జి ఆర్డీఓ రాజేశ్వర్ (కోరుట్ల ఆర్డీఓ) అధికారులకు సూచించారు. మండలంలోని ఆత్మ నగర్, కొనరావుపేట, రాజేశ్వర్‌రావుపేట గ్రామాల్లో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాల్లో తీసుకుంటున్న జాగ్రత్తలు, ఇతర విషయాలను మంగళవారం ఇంచార్జి ఆర్డీఓ పరిశీలించారు. దరఖాస్తులు చేసుకునే వారికి ఫాం అందజేసి నింపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ప్రజాపాలన గ్రామసభతో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను సిబ్బంది నమోదు చేసుకుంటున్న రిజిష్టర్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన ప్రజాపాలన దరఖాస్తులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతిరోజు జరిగే ప్రత్యేక గ్రామ సభలో ప్రజల నుండి దరఖాస్తులను తీసుకోవాలని వారికి ఐదు గ్యారంటీలను సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలకు వివరించి వారికి కావాల్సిన ఫారంలను అందజేయాలని తిరిగి దరఖాస్తు చేసుకునే ముందు క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ



మేరకు ఎంపిపి మారు సాయిరెడ్డి మండలంలోని నిర్వహిస్తున్నటువంటి గ్రామ సభలను పరిశీలించి ప్రజలు అర్జి చేసుకునే దరఖాస్తు ఫాంలో తప్పులు దొర్లకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. దరఖాస్తుపై ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కోరెపు శ్యామల మురళి, నేరెళ్ళ లక్ష్మి రాజగౌడ్, జరుపుల శ్రీనివాస్, ఎంపిడిఓ భీమేష్‌రెడ్డి, నాయకులు, అధికారులు, ప్రజలు, తదితరులు

# లొంకకేసారం లో అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం లొంకకేసారం గ్రామానికి అయోధ్య రామ మందిరం నుండి తీసుకువచ్చిన రాములవారి అక్షింతలు సర్పంచ్ ఎండి.మంజూర్ ఆద్వర్యంలో గ్రామస్తులతో కలిసి కల్వచర్ల వేణుగోపాల స్వామి ఆలయం నుండి లొంకకేసారం గ్రామంలోని హనుమాన్ ఆలయం వరకు శోభయాత్ర నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి, అనంతరం ఇంటింటికి పంపిణీ చేశారు.సర్పంచ్ గా లొంకకేసారం గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సర్పంచ్ ఎండి మంజూర్ ముస్లీం అయినప్పటికీ కులమతాలకు అతీతంగా మండలంలోని హిందూ దేవాలయాల అభివృద్ధి కొసం అనేక సార్లు తనవంతు సహాయం చేయడం జరిగింది.ఈ క్రమంలోనే గ్రామంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో రాములవారి తలంబ్రాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలోని



ప్రతి ఇంటికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బేగంపేటలో ప్రజాపాలనపై అవగాహన కార్యక్రమం

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని బేగంపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన ఆరు గ్యారెంటీల పథకాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో కళాకారులు ఈదునూరి పద్మ తన బృందంతో మహాలక్ష్మి,ఇందిరమ్మ ఇల్లు,గృహజ్యోతి,అభయహస్తం,రైతు భరోసా పథకాల పైన అవగాహన కల్పిస్తు మాట,పాట రూపం లో ప్రజలను చైతన్యం చేసె ప్రయత్నం చేసారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ,మండల స్పెషల్ ఆఫీసర్,ఎమ్మార్వో,ఎంపీఓ,సర్పంచ్,కార్యదర్శి,కళాకారులు డిల్లీ,జనగామ రాజనర్సు,రమాదేవి,సానగొండ రవిందర్,జక్కుల స్వప్న,స్పందన,జన్నె స్వేత,తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో నూతన సంవత్సర వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

**రుదంగ్రి ప్రభాతవార్త :** రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్, కేరళ స్కూల్‌లలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలో భాగంగా విద్యార్థులు తరగతి ఉపాధ్యాయులతో కలిసి కేక్‌లు కట్ చేసి, స్వీట్స్ పంపిణీ జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి రాబోవు సంవత్సర పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సదానందం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడిగా మాచర్ల సదానందం మంగళవారం నియమకమయ్యారు. ఈరోజు జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మంభేరి నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు నియమక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన సదానందం మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన సంఘ జిల్లా అధ్యక్షులకు, పట్టణ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు, బొమ్మల శంకర్, లక్ష్మయ్య, అప్పుల శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో రావడంతో కొత్తగా కొలువుదీరిన పలువురు మంత్రులైన పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబులను కాంగ్రెస్‌సీనియర్ నాయకుడు కొమొరెడ్డి లింగారెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీఓ శంకర్

**రుదంగ్రి ప్రభాతవార్త :** ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శంకర్ అన్నారు. మంగళవారం రుద్రంగి మండలంలోని మానాల గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అరుగ్యారంటీలకు గ్రామస్తుల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అరుగ్యాంంటీలకు గ్రామస్తుల నుండి జనవరి 6వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. మానాలలో 617 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజలు దరఖాస్తులను నిర్ణిత సమయంలో గ్రామ ఇంచార్జులకు అందించి రసీదు పొందలన్నారు. ఈ కార్యకమ్రంలో వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, పిఎసీఎస్ చెర్మన్ ఎలేటి చిన్నారెడ్డి, సర్పంచ్ అల్లూరి మానస, ఎంపీఓ సుధాకర్‌లతో పాటు అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థినికి ఘన సన్మానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



సాఫ్ట్ బేజ్‌బాల్ పోటీలలో కేరళ రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణకి చెందిన అండర్ 16, అండర్ 14ల జట్టుల్లో మెట్‌పల్లి మండలంలోని కొనరావుపేట గ్రామానికి చెందిన ఏనుగందుల వనజకి అండర్ 16లో ద్వితీయ బహుమతి సాధించగా మంగళవారం వనజను గ్రామ సభలో సర్పంచ్ కోరెపు శా ్యమల ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర ్పంచ్ మారు జనార్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు పరందాములు, డాక్టర్ శ్వేత, సరోజ, ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్నా విరమించిన పెట్రోల్, ఆయిల్ ట్యాంకర్ల ఓనర్లు

చండూరు,2జనవరి,ప్రభాతవార్త:

కేంద్రం ప్రవేశపెట్టిన హిట్ అండ్ రన్ చట్టాన్ని నిరసిస్తూ తెలంగాణలో పెట్రోల్,ఆయిల్ ట్యాంకర్ల యజమానులు , డ్రైవర్లు చేపట్టిన ధర్నాను ఎట్టకేలకు విరమించారు. దీంతో ట్యాంకర్లు రోజులాగే నడిచేందుకు మార్గం సుగమం అయ్యింది.ధర్నాకు పిలుపునివ్వడంఓ పెట్రోల్ బంకులవద్ద నోస్టాక్ బోర్డులు కనిపించాయి.దీంతో బంకులవద్ద వాహనాలు నిలిచిపోయాయి.హిట్ అండ్ రన్ సంబందించి కలోనియల్ యుగం ఇండియన్ పీనల్‌కోడ్ ఇండియన్ జ్యుడిషియల్ కోడ్ ద్వారా మార్పులు చేశారు. కఠిన నిబంధనలు రూపొందించారు.వాహనదారులు వాహన చోదకులను ఢీ కొట్టి పారిపోవడం, అదేవిదంగా అధికారులకు సమాచారం ఇవ్వకుండా ఉంటే కొత్త చట్టం ప్రకారం ఆ వ్యక్తికి రూ.2లక్షల జరిమానా విధించవచ్చు,అంతేకాకుండా 10సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

**కొత్త నిబంధనలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా లారీ డ్రైవర్ల నిరసన:**

కొత్త నిబంధనలతో నిరసనకు దిగిన లారీ డ్రైవర్లు పలు చోట్ల ఆందోళనలు చేపడుతున్నారు. దీంతో ఈ ప్రభావం నేరుగా పెట్రోల్ పంపుల వద్ద కనిపించింది.

## కొనసాగుతున్న ఆరు గ్యారెంటీలా దరఖాస్తులు స్వీకరణ

చింతపల్లి ప్రభాతవార్త:

చింతపల్లి మండలంలో ప్రజా పాలనా అభయ హస్తం ఆరు గ్యారెంటీల అర్హులైన లబ్ధి దారులకు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో గ్రామాల లో దరఖాస్తులు తీసుకునే కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో మంగళవారం నాటికి నాలుగో రోజుకు చేరింది. చింపల్లి మండలంలో గడియగౌరారం, కిష్టరాయన్ పల్లి, గొల్లపల్లి, చాకలిశేరి పల్లి గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి. దరఖాస్తులను గ్రామాల వారిగా గడియ గౌరారంలో 730, కిష్టరాయన్ పల్లిలో 582, గొల్లపల్లిలో 310, చాకలిశేరు పల్లెలో 265 దరఖాస్తులు ప్రజల నుండి అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హర్షద్, ఆర్ఐ యాదయ్య, రెవిన్యూ సిబ్బంది, ప్రభుత్వ అధికారులతో పాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

## నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు

## లింగన్నపేట, కొత్తపల్లి గ్రామాలలో ప్రజాపాలన

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండలం లింగన్నపేట, కొత్తపల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా రెండు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చీటి ఉమేష్‌రావు పాల్గొన్నారు, ప్రజాపాలనలో తహసీల్దార్ లగిశెట్టి భూపతి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీపీ వంగ కరుణ, సర్పంచ్‌లు దొంతినేని చైతన్య, అక్కపల్లి సరళ, సెస్ డైరెక్టర్ గౌరినేని



నారాయణరావు, ఎంపీఓ రాజశేఖర్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి రుణాలు యువత సద్వినియోగం చేసుకోవాలి

## నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

స్వయం ఉపాధి రుణాలను ప్రతీ ఒక్క యువత సద్వినియోగం చేసుకోవాలని నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం గ్రామానికి చెందిన సుధమాల మహేందర్‌కు సహకార బ్యాంక్ రుణం ద్వారా 9లక్షల 24వేల స్విఫ్ట్ కారును లబ్దిదారునికి అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ యువత బ్యాంక్ ద్వారా కల్పిస్తున్న స్వయం ఉపాధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సహకార బ్యాంక్ ద్వారా ఉన్నత చదువులు దదివే వారికి విద్యా అర్హత రుణాలు, గృహనిర్మాణాలు, పాల ఉత్పతి, చిన్న తరహ పరిశ్రమలు, కారు తదితర రుణాలు అందచేస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ అందించే రుణాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ మోతే రాజిరెడ్డి, సింగిల్ ఉపాధ్యక్షులు రామాంజనేయగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని



నారాయణరావు, సింగిల్ విండో సిబ్బందితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు అమలు చేసి తీరుతాము

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

*పెగడపల్లి - ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను ఆమలు చేసి తీరుతామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ అన్నారు. శనివారం పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన సభలో పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజలు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్దితో పని చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల వద్దకు పాలన తీసుకవస్తూన్నామని, నాయకులము కాదని సేవకులమని అన్నారు. అన్ని దరఖాస్తులకు ఒకే పామ్ నింపి ఇవ్వాలని, అధికారులు ప్రజలకు సహకరించాలన్నారు. గ్రామ పాలకవర్గం నూతనంగా ఎన్నికై గ్రామానికి వచ్చిన విప్ లక్ష్మణ్‌కుమార్‌ను గజమాలతో ఘనంగా సన్మానించి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా ప్రత్యేక అధికారి పిడి లక్ష్మీనారయణ, ఎంపిడివో పుల్లయ్య, సూపర్‌డెంట్ చక్రధర్, ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, నాయకులు బుర్ర రాములు గౌడ్, ఒరుగల శ్రీనివాస్, సంది మల్లారెడ్డి,



కడారి తిరుపతి, ఇస్లావత్ రవినాయక్, సింగసాని స్వామి, చాట్ల విజయభాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం అనీల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు

*సిరిసిల్ల (ముస్తాబాద్), ప్రభాతవార్త.*

ముస్తాబాద్ మండల కేంద్రంలో రాఘవేంద్ర ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ఆధ్వర్యంలో విద్యా బోధనలు కాకుండా క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు రైతులు పండించే పంటలపై అవగాహన కల్పించడం కోసం వ్యవసాయ క్షేత్రానికి తీసుకెళ్లారు. పంట పొలాల్లో పంటలకు భూమి ఎలా తయారు చేయాలనేదానితోపాటు దుక్కి దున్నడం, నాట్లు వేసే విధానం తదితర అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు సంధ్య మాట్లాడుతూ చదువుతోపాటు క్షేత్ర స్థాయిలో అనుభవం చాలా అవసరమైన పుస్తకంలో చదివేది వేరు క్షేత్ర స్థాయిలో మరొక రకంగా ఉంటుందని, ముఖ్యంగా పంట వేసినప్పటి నుంచి దిగుబడి ఇంటికి వచ్చే దాకా చేసే పనులు, రైతులు కష్టపడే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నరేష్, ఉపాధ్యాయురాలు పద్మ, మంజూల, సంధ్య, అపర్ణ, భాను, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాధు గోవును సంహరించిన గుర్తు తెలియని దుండగులు

*శంకరపట్నం, ప్రభాత వార్త:*



శంకరపట్నం మండల పరిధిలోని మొలంగూర్ గ్రామంలో సాధు గోవును సంహరించిన ఘటన చోటుచేసుకుంది. మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల పద్మ కుమారస్వామి కుటుంబ సభ్యులు ఓ గోవును సాదుకుంటున్నారు. సోమవారం అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆ గోవును అపహరించి గ్రామ చివర నిర్మానుశ్య ప్రాంతానికి తీసుకువెళ్ళి దానిని సంహరించారు. ఆ సాధు గోవుకు చెందిన దుండగులు కోసి పడివేసిన కాలును ఓ శునకం తీసుకువచ్చి గాజుల పద్మ కుమారస్వామిలు నివసిస్తున్న పరిసరాలలో వేసింది. అది చూసిన కుటుంబ సభ్యులు ఆ కాలు వారు సాదుకుంటున్న గోవుదని నిర్ధారించుకుని కన్నీరు మున్నీరు గా విలపించారు. అనుమానితులపై కుటుంబ సభ్యులు స్ధానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పురగిరి క్షత్రియ క్యాలెండర్ ఆవిష్కరణ

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం ఆధ్వర్యంలో సంఘ కుల బాంధవులందరూ కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ముందుగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మండ సాయి ప్రణీత్ హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పెరిక కుల బాంధవులందరూ సుఖ సంతోషాలతో, ఐకమత్యంగా ఉండి సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు లగిశెట్టి చంద్రమౌళి, ఎంబడి పోచన్న, ఎల్.ప్రకాష్, దుండే ప్రశాంత్, రావుల సందీప్, అభిలాష్ తదితరులున్నారు.

## 30వ డివిజన్ ప్రజా పాలన వార్డు సభ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కార్పొరేటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న 30వ డివిజన్‌లో మంగళవారం ప్రజా పాలన వార్డు సభ జరిగింది. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ పాల్గొని అభయ హస్తం దరఖాస్తులను మంగళవారం స్వీకరించారు. కార్యక్రమంలో కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్, డిప్యూటీ కమీషనర్ త్రయంబకేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

# చలికాలంలో ఆరోగ్యరక్షలో కీలక భూమిక పోషిస్తున్న ఓపెన్ జిమ్

## - ఓపెన్ జిమ్ అభివృద్ధికి మరింత కృషి చేస్తా
## - ఓపెన్‌జిమ్ నూతన అధ్యక్షుడు కూర కోటేష్



మంథని - ప్రభాతవార్త

చలికాలంలో ఆరోగ్యాన్ని రక్షించుకోవటానికి వాకింగ్, వ్యాయామం చేయటానికి చాలామంది ఉత్సాహం చూపుతారు. దీనిలో భాగంగా మంథనిలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లో గత కొద్ది రోజుల నుండి పట్టణానికి చెందిన పలువురు వ్యాయామ ఉపకరణాలను వినయోగిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. పట్టణంలోని బొక్కల వాగు కట్టపైన ఉన్న ఓపెన్ జిమ్‌లో పలు రకాల వ్యాయామం చేసుకునేందుకు వీలుగా ఉపకరణాలు ఉన్నాయి. దీనిని తెల్లవారు జామున 4గంటల నుండి 8గంటల వరకు పలువురు రిటైర్డు ఉద్యోగులు, యువకులు, మహిళలు వచ్చి వ్యాయామం చేస్తారు. ఈ ఓపెన్‌జిమ్ బొక్కలవాగు కట్టపైన వాకర్స్ పెరిగి పోయారు. ఇతర ప్రాంతాల్లో వాకింగ్ చేసేవారు ఇక్కడి వచ్చి ఓపెన్ జిమ్‌లో వ్యాయామాన్ని చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఓపెన్ జిమ్ నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకున్నారు. దీనికి అధ్యక్షునిగా ఎన్నికైన కూర కోటేష్ మాట్లాడుతూ ఓపెన్‌జిమ్ ను పట్టణంలోని చాలామంది ఉపయోగిస్తున్నారని ఇక్కడ మరింత సౌకర్యంగా ఉండేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్‌బాబు సహాకారంతో దీనిని తీర్చిదిద్దుతామన్నారు. ఓపెన్ జిమ్‌కు వచ్చి అందరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. ఎక్కువ మంది జిమ్‌కు వస్తే వారికి సరిపోడే విధంగా పరికరాలను ఏర్పాటు చేసేవిధంగా కృషిచేస్తామన్నారు. తమను ఏకగ్రీవంగా ఎనున్నకున్న సభ్యులందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఓపెన్‌జిమ్ నూతన కార్యవర్గం మంథని పట్టణ ఓపెన్ జిమ్ నూతన కార్యవర్గాని న సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ లధ్యక్షునిగా ఎం ఎస్ రెడ్డి, అధ్యక్షునిగా కూర కోటేష్, ప్రధాన కార్యదర్శిగా జనగామ వెంకట రమణారావు, ఆర్థిక కార్యదర్శిగా అప్పాల పోచమల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఒల్లాల శంకర్‌లింగం, వరాల ఉషారాణి, మాచిడీ కృష్ణగౌడ్, కార్యవర్గ సభ్యులుగా మంథని వేణు, ఐత రాకేష్‌కుమార్, నారమళ్ల లక్ష్మణ్, వడ్ల కొండడ శంకర్, మీడియా కన్వీనర్‌గా దొరగోర్ల రవి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మంథని డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా శ్రావణ్‌కుమార్

మంథని - ప్రభాతవార్త



మంథని డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా నూతనకమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా జంజర్ల శంకర్, అధ్యక్షునిగా పినగాని శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా చిట్టిమల్ల సంతోష్‌లు ఏక గ్రీవంగా ఎన్నికైనారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా మాచిడి కిరణ్‌గౌడ్, జగన్‌గౌడ్, కోశాధికారిగా మాచిడి రాజేంద్రప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా రావికంటి సతీష్, కార్యవర్గ సభ్యులుగా మూగ శ్రీకాంత్, శివప్రసాద్, తూర్పాటి రాము, మాచిడి ప్రదీప్‌గౌడ్, పెరుగు రాకేష్‌లు ఎన్నికైనారు. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# పేదలకు సంక్షేమ పథకాలు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## ఎంపిపి కొండ శంకర్

మంథని రూరల్ - ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ద్వార అభయహస్తం కింద ఆరు గ్యారెంటీ పథకాలకు ధరఖాస్తులు స్వీకరిస్తుందని దీనిని మండల ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంథిన ఎంపిపి కొండ శంకర్ అన్నారు. రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ప్రజాపాలనలో భాగంగా మంగళవారం మండలంలోని బిట్టుపల్లి , ఆరెంద, మల్లారం, పుట్టపాక, నగరంపల్లి, పోతారం, ఉప్పట్లగ్రామంలో ఆయన పలువురి వద్దనుండి ప్రజాపాలన ధరఖాసుతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనకు గ్రామాల్లో మంచి స్పందన లభిస్తుందని ప్రజాపాలనలో ప్రజలు మహాలక్ష్మి పథకానికి, గ్యాస్‌కు ఉచిత విద్యుత్, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు,, రైతు భరోసాతో పాటు రేషన్ కార్డుల కోసం కొత్తగా పెళ్లైయిన వారు కూడ ధరఖాస్తులు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం, వైస్ ఎంపిపి కొమ్మిడి స్వరూప్‌రెడ్డి, తాహసీల్దార్ రాజయ్య, ఎస్సైన కిరణ్, ఆర్ఐ రాజిరెడ్డి, ఏవో శ్రీకాంత్, ఏపిఓ సదానందం, బిట్టుపల్లి సర్పంచ్ పోగుల సదానందం, ఉప్పట్ల సర్పంచ్ బడికెల నర్సయ్య, ఎంపివో ఆరిఫ్, గ్రామశాఖ కాం గ్రెస్ అద ్యక్షుడు పోగుల మహేందర్, ఉపాధ్యక్షుడు గువ్వల రాయమల్లు, పోచంపల్లి ఓదెలు, గద్దలపల్లి సర్పంచ్ బుద్దార్థి రవి, అక్కపాక సదయ్య, కొయ్యల దేవేందర్ తో పాటు పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో ఎల్ 6 కెనాల్ పూడిక తీత పూర్తి

## దగ్గరుండి పూడిక తీయించిన కిసాన్‌సెల్ చైర్మన్ సురేందర్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలోని శ్రీరాంసాగర్ ఆయకట్టు చివరి రైతులు సాగునీటిక ఇబ్బందులు పడకుండా ఉండటానికి గాను స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఎల్ 6 కెనాల్ పూడిక తీతకు రూ.11లక్షలుమంజూరు చేయగా మంగళవారం కెనాల్ పూడిక తీత పనులు పూర్తి చేశారు. రామగిరి మండలం రాజాపూర్ గ్రామం నుండి పాత రచ్చపల్లి, అక్కెపల్లి, కన్నాల, పందులపల్లి, మల్లేపల్లి గ్రామాల మీదుగా ఉన్న ఎల్ 6 కెనాల్‌లో ఉన్న పూడికను జెసిబి ద్వార తీయించారు. దీనితో రైతులకు సాగునీరు ఆయకట్టు చివరి పొలాల వరకు అందుతాయి. కాగా ఎల్ 6 కెనాల్ పూడిక తీయటంతో దాదాపు 3వేల ఎకరాలకుసాగునీరు అందుతుందని ఆయకట్టు చివిరి భూములైన ఖానాపూర్, మంథని శివారులోని పొలాలకు పుష్కలంగా సాగునీరు అందుతుందని కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి తెలిపారు. ఎల్ 6 కెనాల్ పూడిక తీత కార్యక్రమాన్ని ఆయన దగ్గరుండి చేయించారు. రైతులకు పొలాలకుసాగునీటిని త్వరిత గతిన అందించే విధంగా ఎల్ 6 కెనాల్ పూడిక తీతను పూర్తిచేయించిన మం త్రి శ్రీధర్‌బాబుకు రామగిరి, మంథనిమండలాల రైతుల పక్షాన సురేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# జీవితంపై విరక్తిచెంది వ్యక్తి ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:

జీవితంపై విరక్తిచెంది ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గంభీరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఎండి ఇబ్రహిం (55) వ్యక్తి స్థానిక నమాజ్ చెరువులో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఇంటి నుండి బజారుకు వెల్లి వస్తానని వెల్లిన ఇబ్రహిం రాత్రి వరకు ఇంటికి రాకపోగా, అతనికై వెతుకగా మంగళవారం చెరువులో శవమై తేలినట్లు బందువులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. గత కొంత కాలంగా పక్షవాతంలో కుండిపోయి జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు. శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.



# నేడు కమాన్‌పూర్‌లో ప్రజాపాలన

## - ఏర్పాట్లను పరిశీలించిన ఎంపిడివో

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండల కేంద్రంలో నేడు జరిగే ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఎంపిడివో విజయ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. కమాన్‌పూర్ గ్రామానికి చెందిన ప్రజలకు అవసరమైయ్యే విధంగా టెంట్లతో పాటు వారికి కావలసిన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ప్రజాపాలన కార ్యక్రమం కొనసాగుతుందని దీనిని కమాన్‌పూర్ గ్రగామ ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ధరఖాస్తు పారాలు ఉచితంగా అందిస్తామని ఆయన తెలిపారు.

# హుజురాబాద్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**- సిఎం రేవంత్‌రెడ్డికి ప్రణవ్‌బాబు విజ్ఞప్తి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ పరిస్థితులపై ఆరాతీసినట్లు తెలిసింది. నియోజకవర్గ పరిస్థితులపై వివరించిన కాంగ్రెస్ యువనేత ప్రణవ్‌బాబు నియోజకవర్గంలోని 5మండలాల పరిధిలో ప్రజలకు అత్యవసరమైన మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రణవ్‌బాబు కోరినట్లు తెలిసింది. నియోజకవర్గంలో ఈ నెల 28న ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుండి సమున్నతమైన స్పందన వస్తున్నదని, 5సంవత్సరాలుగా ఒక్క రేషన్‌కార్డు అందని నియోజకవర్గ ప్రజలు రేషన్‌కార్డుల కోసం, మహిళల పెన్షన్ కోసం, ఇండ్ల నిర్మాణం కోసం ఎక్కువ సంఖ్యలో ప్రజలు దరఖాస్తు చేసుకుంటున్నారని ప్రణవ్‌బాబు సిఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. కరీంనగర్ జిల్లాను రానున్న రోజుల్లో రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, దివంగత మాజీ ప్రధాని పివి నర్సింహారావు, దివంగత రాజ్యసభ సభ్యులు సింగాపూర్ రాజేశ్వర్‌రావు పుట్టిపెరిగిన హుజురాబాద్ గడ్డకు ఆ ప్రాంత ప్రజలకు సమూచితమైన స్థానం కల్పిస్తామని హుజురాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణవ్‌బాబుకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. ప్రస్తుతం వారం రోజులుగా ఒడితల ప్రణవ్‌బాబు జమ్మికుంట మున్సిపాలిటీలో ఏర్పడిన రాజకీయ సంక్షోభం బాధ్యతలను భుజంపై వేసుకుని హైద్రాబాద్ కౌన్సిలర్ల క్యాంపులో ప్రధాన భూమిక పోషిస్తున్నట్లు తెలుస్తుంది. రానున్న నాలుగు రోజుల్లో ఫలితాలు ఎలా ఉంటాయన్నది.. హుజురాబాద్ నియోజకవర్గంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

# ప్రజాపాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ

**- అడిషనల్ కలెక్టర్ రాధిక**



**కమలాపూర్, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకం ప్రజాపాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అడిషనల్ కలెక్టర్ రాధిక పేర్కొన్నారు. కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెం, వంగపల్లి గ్రామాలలో హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక, ప్రజా పాలన కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, ప్రజలు దీనిని గమనించాలని సూచించారు. ఎవరు కూడా సమయం లేదని తొందర పడొద్దు అని, ప్రజలు దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన దరఖాస్తు దారుల ఫారంలను పరిశీలించారు. దరఖాస్తు ఫారం లో వివిధ కాలంలో నింపిన నెంబర్లకు, సంబంధించిన జిరాక్స్‌లను జతపరచవలనని సూచించారు. నెంబర్లు ఎవరైనా తప్పుగా రాసినచో, జతపరిచిన జిరాక్స్‌లు ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తు ఫారం నింపడంలో ప్రజలకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మాధవి, సిఐ సంజీవ్, ఎంపివో విమల, ఆర్ఐ లు అశోక్ రెడ్డి, శ్రీనివాస్, అధికారులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, అంగన్‌వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన గ్రామ సభల నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సిరిసిల్ల (ముస్తాబాద్), ప్రభాతవార్త:** అభయ హస్తం 6 గ్యారెంటీ పథకాల ద్వారా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను పేదలు లబ్ధిపొందేందుకు చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. మంగళవారం మండలంలోని కొండాపూర్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలను తప్పులు లేకుండా నింపి అధికారులకు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ధరఖాస్తుల్లో బ్యాంకు అకౌంట్ వివరాలు అడగలేదు

**- అకౌంట్ సెంటర్‌ల కోసం మళ్ళీ గ్రామసభలు నిర్వహిస్తారా ?**

**- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్**



**కరీంనగర్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న అభయహస్తం, ఇందిరమ్మ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల కోసం ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తూ, ఆ ధరఖాస్తుల్లో బ్యాంకు అకౌంట్ వివరాలు అడగకపోవడం విడ్డూరంగా ఉందని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ విమర్శించారు. ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డ్ వివరాలు సేకరిస్తూ బ్యాంకు వివరాలు ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం లేదని, సంక్షేమ పథకాలు ఎలా అందిస్తారో ప్రజలకు తెలిపాలని డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. డిజిటల్ కాలంలో మరి బ్యాంకు అకౌంట్ వివరాలు ఎందుకు అడగడం లేదని, మళ్ళీ వివరాల కోసం ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందా అని ఎద్దేవా చేశారు. ధరఖాస్తు ఫారంలో బ్యాంకు అఖౌంట్ గురించి అడగకపోవడంతో ప్రజలు సందేహపడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ యుగంలో ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు కోసం బ్యాంకు అకౌంట్ లేకుండా లబ్ధిదారులకు ఎలా సంక్షేమ పథకాల డబ్బులు ఎలా చెల్లిస్తారని అన్నారు. ప్రభుత్వ తీరుతో ప్రజలు ఆగమవుతున్నారని, ప్రభుత్వం ఈ సమస్యపై వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు ఏనుగు రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్‌వో రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు బైరం పద్మయ్య, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు హైమద్, దూలం సంపత్‌గౌడ్, సాయికృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా

**కోరుట్ల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలను ప్రతి ఒక్కరు విధిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య పంక్షన్ హాల్‌లో ప్రజాపాలన దరఖాస్తుల కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పథకానికి దరఖాస్తులు చేసుకునేందుకు అట్టి ఫామ్‌లను ప్రతి ఇంటికి ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేస్తుందని, ప్రతి ఒక్కరు ఇంటికి ఒకటే చొప్పున దరఖాస్తులు సమర్పించాలన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తదుపరి డిసెంబర్ 9న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. మిగితా 5గ్యారెంటీలకు గత నెల 28నుండి ఈ నెల 6వరకు గ్రామాలు, పట్టణాల్లోని అర్హులైన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. అట్టి దరఖాస్తు వెంట రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లు మాత్రమే జతచేసి అట్టి ఫారాన్ని పూర్తిగా నింపి కేటాయించబడిన కౌంటర్లలో సమర్పించాలని సూచించారు. ఈ గార్యెంటీలే కాకుండా రేషన్‌కార్డు, భూసమస్యలు, ఇతర ఎలాంటి సమస్యలున్నా దరఖాస్తు రాసి ప్రత్యేక కౌంటర్లలో అందజేయవచ్చున్నారు. ఈ దరాఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందుపరిచి అర్హులైన లబ్దిదారులకు వంద రోజుల్లో లబ్ది చేకూరనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 190టీంలను ఏర్పాటు చేశామని, సుమారు 2లక్షల 85వేల హౌజ్ హోల్డ్స్ ఉన్నాయని, ఇప్పటి వరకు లక్ష 35వేల 5వందల అప్లికేషన్స్ పంపిణీ చేశామన్నారు. అధికారులు, సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలని, దరఖాస్తుదారుడు ఇచ్చిన దరఖాస్తులకు రశీదు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేశ్వర్, డీపీఓ దేవరాజ్, మైనింగ్ సహాయయ సంచాలకులు విజయ్‌కుమార్ రాథోడ్, ఆర్‌అండ్‌బీ ఈఈ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.




వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364